




# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

కర్నూలు నంద్యాల

శుక్రవారం 18 జూలై 2025

పేజీలు 8




మాట్లాడుతున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

## సీమ పై వైసీపీది ఓట్ల రాజకీయం..

# మాది అభివృద్ధి సంకల్పం

- నీటి ప్రాజెక్టులకు ఆద్యుడు ఎన్టీఆర్
- ప్రజా సంక్షేమం ఓ బాధ్యత
- నీటి కోసం ఘర్షణ వద్దు..ఇచ్చి పుచ్చుకుందాం
- నదుల అనుసంధానం జీవితాశయం
- గోదావరి బోర్డు హైదారాబాద్-కృష్ణాబోర్డు విజయవాడ..
- హంద్రీనీవాకు రూ.1 ఖర్చుపెట్టని వైసీపీ ప్రభుత్వం
- సాగునీటి వినియోగదారుల సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు

**నంద్యాల, మేజర్‌న్యూస్ బ్యూరో:** రాయలసీమ జిల్లాలకు సాగు, తాగు నీరు ఇచ్చానన్న సంతృప్తి ఎన్నటికీ మరువలేనని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. సీమ కరవు, రైతుల కష్టాలు తనకు తెలుసని, సాగునీటితో సీమ ప్రజల జీవితాల్లో మారుతాయన్నారు. రాయలసీమపై వైసీపీది ఓట్ల రాజకీయమన్నారు. కూటమి ప్రభుత్వానిది రాయలసీమలో


మిగతా 2లో



## సూర్య దినపత్రికకు 19వ వార్షికోత్సవ శుభాకాంక్షలు..



ఐవి పక్కీరారెడ్డి
సీనియర్ తెలుగుదేశం నాయకుడు



ఐ.వి ఉగ్రసేనా రెడ్డి
మండల తెలుగుదేశం అధ్యక్షుడు



కాట్రెడ్డి మల్లికార్జున రెడ్డి
బనగానపల్లె మార్కెట్‌యార్డు ఛైర్మెన్



చల్లా విజయభాస్కర్ రెడ్డి
తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి

ప్రజల పక్షాన నిలబడి నిజాలను నిర్భయంగా ప్రచురిస్తూ
ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకొని వస్తున్న
నేటీ దిన పత్రిక సూర్యకు, యాజమాన్యానికి
మా ప్రియతమ నాయకులు సమాజమే
దేవాలయంగా భావించి నిత్యం
ప్రజా సంక్షేమం కోసం అలుపెరుగని కృషి చేస్తున్న జలదాత
బనగానపల్లె అపర భగీరథుడు నియోజకవర్గ ప్రజల
ఆశా జ్యోతి పేదల పాలిట పెన్నిధి
రాష్ట్ర రోడ్లు భవనాల మరియు మౌళిక వసతుల శాఖా మంత్రి
బి.సి జనార్ధన్ రెడ్డి గారికి,
అధికారులకు, పాఠకులకు, విలేకరులకు, స్నేహితులకు
సూర్య దినపత్రికకు .. 19వ వార్షికోత్సవ శుభాకాంక్షలు..
ఇట్లు
అవుకు మండలం ప్రజలు

సూర్య



# సీమపై వైసీపీది ఓట్ల రాజకీయం..మాజీ అభివృద్ధి సంకల్పం



సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు





సమావేశానికి హాజరైన రైతులు ,టీడీపీ నాయకులు,కార్యకర్తలు, ప్రజలు

(మొదటి పేజీ తరువాయి)

అభివృద్ధి సంకల్పమన్నారు. నదుల అనుసంధానం తన జీవితాశయమన్నారు. ఉమ్మడి కర్నూలు జిల్లా పర్యటనలో భాగంగా ఆయన నందికొట్కూరు నియోజకవర్గం మల్యాల వద్ద సాగునీటి వినియోగదారులతో ఆయన సమావేశమయ్యారు. సభలో ఆయన మాట్లాడుతూ సీమలో నీటి ప్రాజెక్టులకు దివంగత ఎన్‌టిఆర్ ఆధ్యుడన్నారు.ఆయన చేపట్టిన ప్రాజెక్టులను ఆచరిస్తున్నామన్నారు. నీటి కోసం తెలుగు రాష్ట్రాల మధ్య ఘర్షణ వాతావరణం వద్దని ఇరురాష్ట్రాలు ఇచ్చిపుచ్చుకుందామని కోరారు. ప్రజా సంక్షేమమన్నది ఒక బాధ్యతగా స్వీకరిస్తున్నామన్నారు. గత వైసీపీ ప్రభుత్వం హంద్రినివాకు ఒక్క రూపాయి అయినా ఖర్చు పెట్టిందా అని ప్రశ్నించారు. సీమలో పుట్టి పెరిగానని, సీమ కరవు కష్టాలు తెలిసిన వాడినని, సీమలో జనవనరులు పొంగేలా చేస్తున్నామన్నారు. ఇందులో భాగంగా గొప్ప ప్రయత్నంలో మరో అడుగు ముందుకు వేసి మల్యాల ఎత్తిపోతల పథకం నుంచి నీటిని విడుదల చేశామన్నారు. సీమ దశ, దిశను మార్చే ది నీళ్ళేనన్నారు. అనంతపురం జిల్లాలో వేరుశనగ పంట ఎండిపోతే రైతులకు ఇన్‌పుట్ సబ్సీడి ఇచ్చానన్నారు. కరవు వల్ల సీమలో పశువులకు గడ్డి వేసుకోలేని పరిస్థితి నెలకొంటే ఇతర ప్రాంతాల నుంచి గడ్డి తెచ్చి పశువుల ను కాపాడామన్నారు. రాయదుర్గం ఏడారిగా మారుతుం టే రూ. వందల కోట్లు ఖర్చు పెట్టి అనేక కార్యక్రమాలు చేశామన్నారు. ఎన్‌టిఆర్ కరవు సీమ చరిత్రను తిరగరాశారన్నారు.అప్పట్లో కొందరు సీమకు నీరు రావన్నారని గుర్తు చేస్తూమరికొందరురాజకీయాలుచేశారని మండిపడ్డారు. హంద్రినివా, గాలేరునగరి, తెలు గుగంగ ప్రాజెక్టులకు ఎన్టీఆర్ శ్రీకారం చుట్టారన్నారు. ఆనాటి ప్రధాని ఇందిరా గాంధీ సమక్షంలో జరిగిన చర్చలో సీమకు నీరిచ్చాకే చెన్నైకి నీరు ఇస్తామని తేల్చి చెప్పారని గుర్తు చేశారు. 1995లో ఉరువకొండలో హం ద్రినివాకు శ్రీకారం చుట్టినప్పుడు అందరూ అసాధ్యమ న్నారన్నారు. కాల్వలు వెడల్పు చేయకపోతే చివరి భూములకు నీరు అందదన్న ఉద్దేశ్యంతో 2024లో ముఖ్యమంత్రిగా బాధ్యతలు తీసుకున్న వెంటనే రూ. 3, 890 కోట్లు విడుదల చేశామన్నారు. హంద్రినివా రెండవ దశ పనులను 15 రోజుల్లో పూర్తి చేసి చివరి ఆయకట్టు వరకు నీరు అందించడమే కాకుండా చెరువులు నింపే బాధ్యత తీసుకుంటానన్నారు. సీమపై టీడీపీకి నిబద్ధత ఉందన్నారు. నందికొట్కూరుఉ నుంచి చిత్తూరుకు నీరు తీసుకొని వెళ్లానంటే కొందరు ఎగతాళి చేశారని, ప్రస్తుతం తెలుగుదేశం పార్టీ నెరవేర్చిందన్నారు. 2019 లో ఒక్క ఛాన్స్ ఇస్తే బాదుడు నరుకుడే చూపించారన్నారు. రాజకీయాల్లో విలువలు ఉంటాయన్నారు. గత టీడీపీ హాయాంలో సీమ ప్రాజెక్టులకు రూ. 12,500 కోట్లు ఖర్చు పెట్టామన్నారు. కొందరు సీమలో కులమ తాలను రెచ్చగొడుతున్నారన్నారు. సీమ ప్రజలకు ఎవరు మంచి చేశారో ప్రజలు గుర్తించాలని కోరారు. ప్రాజెక్టులను నింపడం సినిమా సెట్టింగ్ కాదన్నారు. గత పాలకులు అప్పటి టీడీపీ హాయాంలో టెండర్లను రద్దు చేశారని గుర్తు చేశారు. కూప్పంకు 10 వేల క్యూసెక్కుల నీరు తీసుకొని వెళ్తామని గొప్పలు చెప్పారు. రూ. 10 పైసలు కూడా ప్రాజెక్టుపై ఖర్చు చేయకుండా కూప్పంలో పెద్ద డ్రామా చేశారన్నారు. ఈ ఏడాది కూప్పానికి వచ్చే ఏడాది తిరుపతికి నీరు అందిస్తామన్నారు. టీడీపీ ప్రాజెక్టులను పూర్తి చేస్తే వాటిని వైసీపీ చెడగొట్టిందని ధ్వజమెత్తారు. ఈ ఏడాది సకాలంలో వర్షాలు పడకపోవడం వల్ల ఇబ్బం దులు వచ్చాయన్నారు. కర్నాటక, మహారాష్ట్రల్లో కురిసిన వర్షపు నీటితో జులైలోనే శ్రీశైలానికి నీరు వచ్చిందని, కాల్వలకు నీటిని విడుదల చేశామన్నారు. రాష్ట్రానికి పోలవరం జీవనాడి అన్నారు. నదుల అనుసంధానం చేసుకోగలిగితే రాష్ట్రానికి కరవు రాదన్నారు. పట్టిసీమతో సాగర్ నుంచి వచ్చే నీటిని శ్రీశైలంలో పొదుపు చేసి కృష్ణా డెల్టాకు నీరిచ్చామన్నారు. 120 టిఎంసిల నీరు సీమకు వదిలామన్నారు. సీమలో అన్ని జలాశయాలు కళకళలాడుతున్నాయన్నారు. రాయలసీమను రత్నాల సీమగా మారుస్తామన్న ధైర్యం వచ్చిందన్నారు. శ్రీశైలం మల్లన్న దగ్గర ప్రారంభమైన కృష్ణా జలాలు సాక్ష్యాత్తు ఏడు కొండ స్వామి పాదాలకు చెంతకు చేరుతాయన్నారు. ఇద్దరు దేవుళ్ళను అనుసంధానం చేసి జలహారతి ఇస్తున్నామన్నారు. తిరుపతి వద్ద క్లైమర్ మైన్స్ నన్ను ఏమిచేయలేకపోయాయన్నారు. అంతిమమంగా ప్రజలు బాగుండాలని ఆకాంక్షిస్తున్నాన్నారు. రాష్ట్రానికి రాయలసీమ మణిహారం లాంటిదన్నారు. సీమను రత్నాల సీమగా చేసే బాధ్యత ఎన్‌డిఏ ప్రభుత్వానిదన్నారు. లోకేష్ పాద యాత్రలో చేసిన రాయలసీమ డిక్లరేషన్‌పై అమలు చేస్తామన్నారు. మన పొరుగు తెలుగు రాష్ట్ర తెలంగా ణాతో జగడం అవసరం లేదన్నారు. ఢిల్లీలో నది జలాల విషయంలో జరిగిన తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రుల సమా వేశంలోనీటి వివాదాలపై చర్చలు జరిగాయన్నారు. కొన్ని నిర్ణయాలను తీసుకున్నామన్నారు. తెలంగాణతో గొడవలు పడాల్సిన అవసరం లేదన్నారు. తెలుగు రాష్ట్రాలు ఇచ్చిపుచ్చుకునే రీతిలో వ్యవహరించాలన్నదే కోరిక అన్నారు. గోదావరి బోర్డు హైదరాబాద్‌లో కృష్ణా బోర్డు విజయవాడలో పెడుతున్నామన్నారు. శ్రీశైలం ప్లంజ్ పూల్ పనులకు మనం డబ్బులు ఇచ్చి పనులు చేస్తామన్నారు. అవసరమయితే గోదావరి నీళ్ళను వాడు కోమని తెలంగాణాకు చెప్పామన్నారు. నదుల అనుసం ధానానికి సహకరించమని కోరామన్నారు. సముద్రంలో కి పోయే నీరు ఇరు రాష్ట్రాలు వాడుకుంటే సీమతోపాటు తెలంగాణాలో మెట్ట ప్రాంతాలు బాగుంటాయన్నారు. రాష్ట్రంలో సుపరిపాలనలో తొలి అడుగు వేశామన్నారు. గత ఎన్నికల్లో ప్రజలు అద్భుతమైన విజయాన్ని ఇచ్చారన్నారు. ఎన్నికల్లో చెప్పినట్లే సంక్షేమాన్ని అందిస్తున్నామ న్నారు. ఒక ఇంట్లో ఎందరు ఉన్నా అమ్మ ఒడి ఇస్తున్నా మన్నారు. రాష్ట్రంలో 207 అన్నా క్యాంటిన్లను ప్రారంభిం చి పేదలకు కడుపు నిండా తిండి పెడుతున్నామన్నారు. ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పిస్తామన్నారు. రాష్ట్రంలో రూ. 9.5 లక్షల కోట్ల మేర ఒప్పదం చేసుకున్నామని, వీటి ద్వారా 8.5 లక్షల మందికి ఉద్యోగాలు ఇస్తామన్నారు. నిరుద్యోగ భృతి కూడా ఇస్తామన్నారు. ఇందు కోసం ప్రణాళికలు సిద్ధం చేస్తామన్నారు. సీమను రాజకీయాలకు వాడుకు న్నారని ధ్వజమెత్తారు. టీడీపీ చిత్తశుద్ధితో సీమను అభి వృద్ధి చేసిందన్నారు. జగన్‌కు రాజకీయాల్లో ఉండే అర్హత ఉందా అని ప్రశ్నించారు. వివేకాందరెడ్డిని హత్య చేసి ఒక పత్రికలో నారాసుర రక్తచరిత అని రాశారని గుర్తు చేశారు. నందికొట్కూరు అభివృద్ధి బాధ్యత తాను తీసుకుంటున్నట్లు ప్రకటించారు. సీమలో ప్రతి ఎకరాకు నీరిచ్చి కనీసం రెండు మెట్ట పంటలు వేసుకునే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. వేదావతి ప్రాజెక్టు పనులు వేగంగా పూర్తి చేస్తామన్నారు. గోరుకల్లు మరమ్మత్తుకు రూ. 90 కోట్లు మంజూరు చేస్తున్నామన్నారు. అలగనూరు జలాశయానికి రూ. 36 కోట్లు విడుదల చేసి పూర్తి చేస్తామన్నారు. మిట్టూరులో లిఫ్ట్ ఇరిగేషన్ క్రింద కల్వ మందలపాడు హంద్రినివా, సుజల స్రవంతి కెనాల్‌నుం చి 19వ కిలో మీటరులో ఒక లిఫ్ట్ పెడితే 6 వేల ఎకరాల సుభిక్షమవుతాయని రైతులు కోరడంతో ఇందుకు రూ. 60 కోట్లు విడుదల చేసి పనులు ప్రారంభిస్తామని ఆయ నరైతులకుహామీఇచ్చారు. నియోజకవర్గంలోఒక మోడల్ స్కూల్‌ను,ఆసుపత్రిని నిర్మిస్తామన్నారు. ఈ సమావేశంలో నీటి పారుదల శాఖ మంత్రి నిమ్మలరామానాయుడు,జిల్లా ఇన్‌చార్జిమంత్రి పైయ్యావుల కేశవులు, మం త్రులు బిసి జనార్ధన్‌రెడ్డి, ఎన్‌ఎండి ఫరూక్, ఎమ్మెల్యేలు జయసూర్య, బుడ్డా రాజశేఖర్‌రెడ్డి, గౌరు చరితా,గుమ్మనూరు జయరాం, భూమా అఖిలప్రియ, ఎంపి బైరెడ్డి శబరి,జిల్లా కలెక్టర్ గణియా రాజకుమారి, ఎమ్మెల్సీ బిటి నాయుడు పాల్గొన్నారు.

---

### ఆళ్లగడ్డ మార్కెట్ యాడ్ ఛైర్మెన్ గా

## మైలేరీ సురేఖ

**ఆళ్లగడ్డ మేజర్ న్యూస్ :** ఆళ్లగడ్డ మార్కెట్ యార్డ్ చైర్మన్గా మైలేరీ సురేఖను ఎంపిక చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. గురువారం రాష్ట్రంలోని66మార్కెట్ యార్డ్ లకుచైర్మన్‌లను నియమిస్తూ జీవో విడుదల చేయడం జరిగింది. ఇందులో భాగంగా జనసేనకు చెందిన మైలేరీ సురేఖను మార్కెట్ యార్డ్ చైర్మన్గా నియమించడం జరిగింది. కూటమి పొత్తులో భాగంగా ఆళ్లగడ్డ మార్కెట్ యార్డ్ చైర్మన్ పదవిని జనసేనకు ఇచ్చినట్లు సమాచారం.



మైలేరీ సురేఖ

---

## స్టాండింగ్ కమిటీ ఎన్నికల షెడ్యూల్ విడుదల

**:– ఆగస్టు 1న పోలింగ్, ఫలితాలు**

**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ :** నగరపాలక సంస్థ స్టాండింగ్ కమిటీ ఎన్నికలకు కమీషనర పి విశ్వనాథ్ గురువారం షెడ్యూల్ విడుదల చేశారు. ఈ సందర్భంగా కమీషనర్ నేడు మాట్లాడుతూ శుక్రవారం నోటిఫికేషన్ జారీ చేయనున్నట్లు తెలిపారు. నేటి నుండి 24వ తేదీ వరకు నామినేషన్లు ప్రతిరోజు ఉదయం 11గంటల నుండి మధ్యాహ్నం 3గంటల వరకు స్వీకరించనున్నట్లు తెలిపారు. 25న నామినేషన్ల పరిశీలన, అదేరోజు అభ్యర్థుల జాబితా ప్రచురణ చేయనున్నట్లు తెలిపారు. 28వ తేదీ నామినేషన్ల ఉపసంహరణ, ఆగస్టు 1న ఎన్నికలు నిర్వహించి అదేరోజు ఓట్ల లెక్కింపు చర్యలు చేపట్టనున్నట్లు కమీషనర్ తెలిపారు. ప్రస్తుత పాలకవర్గం ఏర్పడి నాలుగుసార్లు ఎన్నికలు జరిగాయని కార్పొరేషన్‌కు ఇది చివరిగా జరిగే ఎన్నికలు కావడం విశేషమన్నారు. ప్రస్తుతం ఉన్న స్టాండింగ్ కమిటీ సభ్యుల కాలపరిమితి ఈ నెల ఆఖరుకు ముగియడంతో ఈ ఎన్నికలు నిర్వమిస్తున్నట్లు వెల్లడించారు. కొత్తగా ఏర్పడ్డ కమిటీలో 5మంది సభ్యులు ఉంటారని, ఏడాది పాటు వీరికి పదవీ కాలం ఉంటుందన్నారు. నగరపాలక సంస్థకు సంబంధించి రూ.10లక్షల నుండి రూ.50లక్షలు విలువ గల అభివృద్ధి పనులకు నిధులు కేటాయించేందుకు వీరికి ఆమోదం అవసరం ఉంటుందని ఆయన తెలిపారు.




---

## అనిత మృతిపై విచారణ జరపండి

**:– మృతురాలి భర్త వడ్ల నాగేంద్ర ప్రసాద్**



మృతిచెందిన అనిత

**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ :** శ్రీ చక్ర హాస్పిటల్‌లో చికిత్స కోసం వెళితే డ్యూటీ డాక్టర్ ఇచ్చిన మందుల మేరకే తన భార్య అనిత చనిపోయినట్లు అనుమానం ఉందని ఆమె మృతిపై విచారణ జరిపి తమకు న్యాయం చేయాలని మృతురాలి భర్త వడ్ల నాగేంద్ర ప్రసాద్ 4వ పట్టణ పోలీస్‌స్టేషన్ లో ఫిర్యాదు చేశాడు.బుధవారం రాత్రి 11గంటల ప్రాంతంలోఅత్త శారదమ్మ, మామ పోతులూరయ్య ఆచారి అనితను ఆసుపత్రికి తీసుకెళ్లగా వైద్యులు పట్టించుకోకపోవడంతో మృతి చెందిందని వాపోయాడు. అంతకుముందురోజు డ్యూటీలో ఉన్న డాక్టర్ ఐవి సెట్ పెట్టి మందులు రాసియ్యగా ఆసుపత్రిలోని మెడికల్ షాపులో చీటీలో ఉన్న మందులు ఇవ్వకుండ వేరే మందులు ఇవ్వడం వలనే అనిత మృతిచెందిందని దీనిపై సమగ్ర విచారణ జరిపి డ్యూటీ డాక్టర్, ఆసుపత్రి యాజమాన్యంపై తగు చర్యలు తీసుకుని న్యాయం చేయాలని ఆయన ఫిర్యాదులో పేర్కొన్నారు. వడ్ల నాగేంద్ర ప్రసాద్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు 4వ పట్టణ సిఐ విక్రమ సింహ అనుమానస్పదమృతి కింద కేసునమోదు చేసుకునిదర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## ఏఎస్పీల జాబితా సిద్ధం

**:– జాబితాలో జె బాబు ప్రసాద్, సోమన్న**

**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ :** రాష్ట్రంలోని పోలీస్ శాఖలో డిఎస్పీలుగా పనిచేస్తున్న 61 మందిని ఏఎస్పీలుగా ప్రమోట్ చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు చీఫ్ అడ్మినిస్ట్రేషన్ ఆఫ్ ఆఫీసర్ జాబితాను సిద్ధం చేసింది. ఈ జాబితాలో కర్నూలు డిఎస్పీగా పనిచేస్తున్న బాబు ప్రసాద్, కర్నూలు ఏసిబి డిఎస్పీగా పనిచేస్తున్న డి సోమన్న, అనంతపురం విజిలెన్స్ డిఎస్పీగా పనిచేస్తున్న ముత్యాల నాగభూషణంల పేర్లు ఉన్నాయి. 2024–25కు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం ప్రమోషన్లలో భాగంగా ఈ జాబితాను సిద్ధం చేసింది.

- పాణ్యం సిమెంట్ కళాశాల పునఃప్రారంభం
- మాజీ ఎమ్మెల్యే కాటసాని

# తల్లిదండ్రుల కలలను సాకారం చేయండి




**బేతంచెర్ల మేజర్ న్యూస్ :** విద్యార్థులు కష్టపడి ఇష్టంతో విద్యను అభ్యసిస్తే జీవితంలో ఉన్నత స్థాయి చేరుకుంటారని తల్లిదండ్రుల కలలను సాకారం చేయవచ్చని కళాశాల కరస్పాండెంట్ పాణ్యం మాజీ ఎమ్మెల్యే ,వైసిపి జిల్లా అధ్యక్షుడు కాటసాని రాంభూపాల్ రెడ్డి అన్నారు. గురువారం బేతంచెర్ల పట్టణంలోని పాణ్యం సిమెంట్ జూనియర్ కళాశాల పునః ప్రారంభం కార్యక్రమానికి హాజరై ఎంపిపి బుగ్గన నాగభూషణం రెడ్డితో కలిసి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కాటసాని రాంభూపాల్ రెడ్డి మాట్లాడుతూ తల్లిదండ్రులను, గురువులను,పెద్దలను విద్యార్థులు గౌరవించే సంప్రదాయాన్ని అలవాటు చేసుకోవాలని అన్నారు. జీవితంలో ఉన్నత స్థాయి చేరుకున్నప్పటికీ విద్యను నేర్పిన గురువులను మర్చిపోరాదని అన్నారు. 39 సంవత్సరాల క్రితం ఏర్పాటైన కళాశాల ఎంతోమంది విద్యార్థుల విద్యాభివృద్ధికి తోడ్పాటు అందించి ఉన్నత స్థాయికి చేరుకున్నారని అన్నారు. జిల్లా ఆర్ ఐ ఒ శంకర్ నాయక్ మాట్లాడుతూ పాణ్యం సిమెంట్ జూనియర్ కళాశాలకు వచ్చే ఏడాది నుండి పరీక్షా కేంద్రంగా ఏర్పాటు చేయడానికి తమ వంతు కృషి చేస్తానని అన్నారు. అనంతరం కళాశాల అభివృద్ధికి తమ వంతు సహాయంగా రూ.10వేలు చెక్కును ప్రిన్సిపాల్ బాలకృష్ణకు అందచేశారు. అనంతరం ఎంపీపీ బుగ్గన నాగభూషణం రెడ్డి మాట్లాడుతూ నేను కూడా కళాశాలకు పూర్వ విద్యార్థినేనని అన్నారు.గతంలో పనిచేసిన కళాశాల మాజీ ప్రిన్సిపాల్ వేణుగోపాల్ శర్మ మాట్లాడుతూ గతంలో పాణ్యం సిమెంట్ కళాశాల సిమెంట్ నగర్ లో ఉండేదని విద్యార్థులు లేకపోవడంతో కళాశాలను మూసివేసే సమయంలో కాటసాని రాంభూపాల్ రెడ్డి మండల విద్యార్థులకు విద్యను అందించాలనే ఉద్దేశ్యంతో 1996లో బేతంచెర్లలో జూనియర్ కళాశాలను ఏర్పాటు చేశారని ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొని నేడు అన్ని వసతులతో కళాశాలను ఏర్పాటు చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల శాఖ మాజీ డైరెక్టర్ బాబురెడ్డి,వైసిపి జిల్లా అధికార ప్రతినిధి మురళీకృష్ణ, మాజీ లెక్చరర్ లు రియజుద్దీన్,శ్రీనివాసులు ,కళాశాల అడ్వైజర్ భూపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు ఘన సన్మానం



**బేతంచెర్ల మేజర్ న్యూస్ :** బేతంచెర్ల మండల పరిధిలోని గోర్లగుట్ట ప్రాథమికోన్నత పాఠశాలలో పనిచేస్తూ, సాధారణ బదిలీలలో భాగంగా బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులు శివ కుమార స్వామి, వరలక్ష్మి, మారుతీ దేవి మరియు మురళిలను మండల విద్యాధికారి సోమశేఖర్, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాసరెడ్డి పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మద్దిలేటి రెడ్డి ఆధ్వర్యంలో సహచర ఉపాధ్యాయులు, సభ్యులు, గ్రామ పెద్దలు విద్యార్థులు శాలువలతో పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులు అందరూ ఎంతో నిబద్ధతతో, అంకితభావంతో పనిచేసి, పాఠశాల అభివృద్ధికి విద్యార్థుల విద్యాభివృద్ధికి ఎంతగానో కృషి చేశారని, ఉద్యోగికి బదిలీ తప్పనిదని ఎంఇఓ సోమశేకర్ అన్నారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు వెంకటేష్ నాయక్, శివ నాగతీర్థ కుమారి, ఫర్హాత్ జహన్, నసీమ్, నాగరాజు, రంగస్వామి, రాజ రాజేశ్వరి, బాలగుర్రెడ్డి తల్లిదండ్రులు విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## సచివాలయం ఎదురుగానే వర్షపునీరు నిల్వ



**ఓర్వకల్లు, మేజర్‌న్యూస్ :** ఇటీవల కురిసిన వర్షానికి మండల పరిధిలోని ఉయ్యాలవాడ గ్రామంలో ఆర్ అండ్‌బి రోడ్‌లో సచివాలయం ఎదురుగానే వర్షపునీరు నిలిచిపోయింది. దీంతో సచివాలయానికి వచ్చే ప్రజలు, ఉప్పలపాడు, కలుగొట్ల, బుక్కాపురం గ్రామాలకు వెళ్లే ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సచివాలయం ఎదురుగానే ఆర్అండ్‌బి రోడ్డుపై వర్షం నీరు అక్కడే నిలిచిపోవడంతో వాహనదారులకు ఇక్కట్లు తప్పడం లేదు. అయినా ఆర్అండ్‌బి అధికారులు ఏమాత్రం పట్టించుకోవడం లేదని ప్రయాణికులు గ్రామస్తులు వాపోతున్నారు. సచివాలయం ఎదురుగానే ఈ విధంగా ఉంటే ఇక గ్రామాల్లో ఇళ్ల వద్ద ఇంకెంత ఇబ్బందులు పడుతున్నారో ఊహకందని విషయం అని ప్రజలు చర్చించుకుంటున్నారు. సచివాలయానికి రావాలంటేనే ఇబ్బందిగా ఉందని అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# తపాలా ఉద్యోగుల ద్వైవార్షిక మహాసభలు




సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర అధ్యక్షులు వెంకటేశ్వర్లు

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** ఆల్ ఇండియా గ్రామీణ తపాలా ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో 14వ రాష్ట్ర ద్వైవార్షిక మహాసభలను ఘనంగా నిర్వహించారు. విజయవాడ సర్కిల్ పరిధిలోని నంద్యాల జిల్లా చాబోలు గ్రామంలోని ఏఎస్ఆర్ ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన ఈ సమావేశానికి ఆల్ ఇండియా గ్రామీణ తపాలా ఉద్యోగుల సంఘం అధ్యక్షులు వెంకటేశ్వర్లు, జనరల్ సెక్రటరీ ఎస్ఎస్ మహాదేవయ్య, సీకే సుబ్రమని, రాష్ట్ర నాయకులు పాల్గొని గా రాష్ట్ర కార్యవర్గాన్ని, మహిళా సంఘం సభ్యుల కమిటీలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. రాష్ట్ర డివిజన్ అధ్యక్షులుగా కృష్ణయ్య, రాష్ట్ర కార్యదర్శిగా మర్రెడ్డి, కోశాధికారిగా నారాయణలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తపాలా ఉద్యోగులు ఎదుర్కొంటున్న పలు సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. ఈ సమావేశంలో రాష్ట్ర అడహక్ కమిటీ చైర్మన్ శ్రీనివాసరావు, కన్వీనర్ జమాల్‌బాష, స్వర్ణరాజు, నంద్యాల డివిజన్ కార్యదర్శి శశికుమార్, డిపార్ట్‌మెంట్ ఉద్యోగులు, తపాలా ఉద్యోగులు పాల్గొన్నారు.

## పరిశుభ్రతను ప్రతి ఒక్కరూ పాటించాలి

### – టీడీపీ నాయకులు రఘునాథ్‌రెడ్డి



బక్కెట్లను పంపిణీ చేస్తున్న నాయకులు

**మంత్రాలయం రూరల్, మేజర్ న్యూస్ :** చెత్తను ఎక్కడ పడితే అక్కడ పడేయకుండా పరిసరాలు పరిశుభ్రత ప్రతి ఒక్కరు పాటించాలని టీడీపీ ఇంచార్జీ సోదరులు రఘునాథ్‌రెడ్డి పేర్కొన్నారు. మంత్రాలయం మండల పరిధిలోని మాధవరం గ్రామంలో తడిచెత్త పొడి చెత్త వేరు చేసుకునే రెండు బకెట్లను గ్రామ ప్రజలకు ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామాలు స్వచ్ఛందంగా ఉండాలంటే ప్రతి ఒక్కరూ పరిశుభ్రత పాటించాలని తెలిపారు. సీఎం చంద్రబాబు నాయుడు స్వచ్ఛతపై దృష్టి సారించి స్వచ్ఛంద్ర దిశగా పయనిస్తున్నారన్నారు. అందులోభాగంగానే టీడీపీ ఇంచార్జీ రాఘవేంద్రరెడ్డి ఆదేశాల మేరకు టీడీపీ నాయకులు రఘునాథ్‌రెడ్డి, బిజెపి ఇంచార్జీ విష్ణువర్ధన్‌రెడ్డిలు బకెట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ వేణుగోపాల్, శ్రీనివాసులు, విజయ్, బుదూరెడ్డి, కలందాషా, ఉరుకుందు, భీమ్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## చిన్న వయసులో గర్భందాల్చితే వచ్చే సమస్యల పై అవగాహన



పోస్టర్లు విడుదల చేస్తున్న డా. మహేశ్వర ప్రసాద్ తదితరులు

**కర్నూలు, మేజర్‌న్యూస్ :** నగరంలోని స్టాంటనపురం పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం విద్యార్థులకు చిన్న వయసులో పెళ్లి చేసుకుని గర్భం దాల్చితే వచ్చే సమస్యలపై రాష్ట్రీయ బాల స్వస్థ్య కార్యక్రమ సమన్వయకర్త డాక్టర్ మహేశ్వర ప్రసాద్ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెళ్లి వయసు రాకముందే చిన్న వయసులోనే పెళ్ళి చేసుకుని గర్భం దాల్చితే పుట్టబోయే పిల్లలు శారీరక, మానసిక అనారోగ్యాల బారిన పడతారన్నారు. పుట్టిన వెంటనే మరణించడం లేదా ఎన్నో అనారోగ్య సమస్యలు ఎదురవుతాయన్నారు. కావున చిన్న వయసులో పెళ్ళిళ్లు చేసుకోకూడదన్నారు. అలాగే అంటే వ్యాధులు రాకుండ వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలన్నారు. బాలికలలో సంభవించే రక్తహీనత నివారణకు పౌష్టికాహారంతో పాటు ప్రతి గురువారం పాఠశాలలో అందించే ఐరన్ మాత్రలు తీసుకోవాలని తెలిపారు. చిన్న వయసులో గర్భధారణ వల్ల కలిగే నష్టాలను సూచిస్తూ క్లాస్ టీచర్ ఎలిజిబెత్ రాణి, ఫ్లోరోసిన్ కన్సల్టెంట్ సుధాకర్ ఆర్‌బిఎస్‌కే కన్సల్టెంట్ మల్లికార్జున, వైద్యులు డాక్టర్ మౌనికలతో కలిసి డాక్టర్ మహేశ్వర ప్రసాద్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సచివాలయ ఆరోగ్య కార్యకర్త పద్మావతి, ఆశా రుక్మిణి, ప్రొజెక్షనిస్ట్ ఖలీల్ పాల్గొన్నారు.

## వైకాపా మహిళా విభాగ అధ్యక్షులుగా నాడుగేని భీమక్క

### – ఎమ్మెల్యేకు సన్మానం



**కోసిగి మేజర్ న్యూస్ :** కోసిగి మండల మహిళా విభాగ అధ్యక్షురాలుగా నాడిగేని భీమక్కను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలనాగిరెడ్డికి, మురళీరెడ్డికి నాడుగేని భీమక్క, నాడుగేని నారాణా, గోగట్టు రాముడు, బండ్ల గోవిందు పూలమాలవేసి సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాపై నమ్మకముంచి ఈ పదవికి నియమించిన ఎమ్మెల్యే బాలనాగిరెడ్డికి మురళీరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ అభివృద్ధికి కృషిచేస్తామని వారు తెలిపారు. రాబోయే పంచాయితీ ఎన్నికల్లో వైకాపా పార్టీ గెలిచేందుకు కలిసికట్టుగా పనిచేస్తామని తెలిపారు. పార్టీ అభివృద్ధికి ప్రతి ఒక్కరు కృషిచేయాలని ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి అన్నారు. అలాగే ఆర్టిఐ విభాగ అధ్యక్షులుగా సన్నేక్కి ప్రకాష్ కూడా ఎమ్మెల్యే బాలనాగిరెడ్డిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు వీరేష్, పంపారెడ్డి, తాయన్న, సుల్తాన్, ఇసాక్, ఆంజినేయ, ఈరన్న, చంద్రయ్య, నర్సప్ప, నవీన్ పాల్గొన్నారు.

## తూము ద్వారా నీటి విడుదల

**వెలుగోడు, మేజర్‌న్యూస్ :** తెలుగుగంగ జలాశయంలో భాగమైన ఎన్టీఆర్ జలాశయం నుంచి వన్ ఆర్ తూముకు నీటిని టీడీపీ నాయకులు విడుదల చేశారు. శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి ఆదేశాల మేరకు వారు గురువారం వన్ ఆర్ తూముకు పూజ చేసి నీటిని విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీశైలం నియోజకవర్గ సమన్వయకర్త అన్నారావు శేషి రెడ్డి, మండల అధ్యక్షులు అబ్దుల్ కలాం, పట్టణ అధ్యక్షులు మోమిన్ రసూల్, క్లస్టర్ ఇన్‌చార్జ్ ఖలీలుల్లా ఖాన్, అమీర్ హంజా, డా.జాకీర్ హుస్సేన్, రఘుస్వామి రెడ్డి, బోయరేవుల సూర్యనారాయణ రెడ్డి, నాగశేఖర్, రైతులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



వన్ ఆర్ తూము వద్ద టీడీపీ నాయకులు

## స్మార్ట్ మీటర్ల బిగింపును తక్షణమే ఆపాలి

### – 22న స్మార్ట్ మీటర్లను వ్యతిరేకిస్తూ భారీ సదస్సు

**నంద్యాల నూనెపల్లె, మేజర్‌న్యూస్ :** నంద్యాల పట్టణంలోని సాయిబాబానగర్ భగత్‌సింగ్ గ్రంథాలయంలో ప్రజాసంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో స్మార్ట్ మీటర్లను వ్యతిరేకిస్తూ రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు ఈ రౌండ్‌టేబుల్ సమావేశానికి పట్టణ పౌరుల సంక్షేమ సంఘం నాయకులు పుల్లా నరసింహులు అధ్యక్షత వహించగా కన్వీనర్ యేసురత్నం, సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి రమేశ్, క్రిస్టియన్ జేఏసి ఉభయ తెలుగు రాష్ట్రాల కన్వీనర్ జానయ్య, ముస్లిం జేఏసి కన్వీనర్ అబులైజ్‌లు పాల్గొన్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ వినియోగదారులపైన మోపిన ఇంధన సర్దుబాటు తదితర విద్యుత్ చార్జీల భారాలు రద్దు చేయాలని రౌండ్ టేబుల్ సమావేశం తీర్మానించింది. గత సంవత్సరం ప్రజలపై అదనపు భారాలు రూ.15526 కోట్లు రద్దు చేయాలని డిమాండ్ చేసింది. స్మార్ట్ మీటర్ల బిగింపును తక్షణమే ఆపాలని బిగించిన మీటర్లను వెంటనే తొలగించాలని తీర్మానించింది.పెంచిన విద్యుత్ సుంకాన్ని తగ్గించాలని డిమాండ్ చేసింది. డిమాండ్ల సాధన కోసం లక్షల మంది విద్యుత్ వినియోగదారులు ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు.

## ఎరువుల దుకాణాల పై విజిలెన్స్ దాడులు



**కోవెలకుంట్ల, మేజర్‌న్యూస్ :** కోవెలకుంట్లలోని పలు ఎరువుల దుకాణాలపై విజిలెన్స్ అధికారులు గురువారం ఆకస్మిక దాడులు నిర్వహించారు. విజిలెన్స్ ఏడీఏ నరసింహారెడ్డి, ఎస్ఐ రమణప్ప ఆధ్వర్యంలో దాడులు నిర్వహించారు. ఎరువుల దుకాణంలో స్టాక్ రిజిస్టర్, రికార్డులను పరిశీలించగా స్టాక్ రిజిస్టర్‌లో లేని రూ.4.60 లక్షల విలువ చేసే అక్రమంగా నిల్వ చేసిన ఎరువులను స్థానిక వ్యవసాయాధికారులు ఏడీఏ సుధాకర్, ఏవో సుధాకర్‌రెడ్డిలకు అప్పజెప్పినట్లు వ్యవసాయాధికారి సుధాకర్‌రెడ్డి తెలిపారు.

సూర్య



# విషజ్వరాలతో అల్లాడుతున్న.. చిన్నారులు



రోహిత్

పవన్ కుమార్

- మిట్టకందాలలో 15 రోజులనుండి పిల్లలకు జ్వరాలు
- వైద్యం కోసం జిల్లా ఆసుపత్రులకు తీసుకువెళ్లుతున్న వైనం
- అధ్వానంగా గ్రామంలో పరిశుద్ధ్య నిర్వహణ
- పారిశుద్ధ్య లోపంతో జ్వరాలు.. . గ్రామస్తులు ఆగ్రహం

**పాములపాడు మేజర్ న్యూస్ :** పాములపాడు మండల పరిధిలోని మిట్ట కందల గ్రామంలోని ఎస్సీ కాలనీకి చెందిన దాదాపు 15 నుండి 20 మంది పిల్లలు జ్వరాలతో అల్లాడుతున్న సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది .గ్రామస్తులు తెలిపిన వివరాల మేరకు.. గత 15 రోజుల నుండి గ్రామంలో దాదాపు 15 నుండి 20 మంది పిల్లలు జ్వరాలతో అల్లాడుతున్నారని కాలనీవాసులు వాపోతున్నారు . వైద్య సిబ్బంది వస్తున్న కేవలం ఒకటి రెండు మాత్రలు ఇచ్చి సరిపెడుతున్నారని వాటితో తగ్గడం లేదని దీంతో ఆత్మకూరు, నందికొట్కూరు ప్రాంతాలలోని ఆసుపత్రులకు పిల్లలకు చికిత్సలు నిర్వహించుకుంటున్నామని, జ్వరం తగ్గకపోతే జిల్లా ఆసుపత్రులకు తీసుకు వెళ్తున్నామని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామంలో పారిశుద్ధ్య వ్యవస్థ అధ్వానంగా మారిందని, మురికి కాలువలను శుభ్రం చేయడం లేదని వాటి వల్ల దోమలు వృద్ధి చెంది గ్రామంలోని పిల్లలు,పెద్దలు జ్వరాల బారిన పడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలో బ్లీచింగ్, దోమల స్ప్రే చేయకపోవడంతో ఈ పరిస్థితి నెలకొందని, వైద్య సిబ్బంది గ్రామానికి వస్తున్నా ప్రయోజనం లేదని పారిశుద్ధ్యం లోపించడంతోనే ఈ దుస్థితి గ్రామంలో నెలకొందని అంటున్నారు. అధికారులు ఇప్పటికైనా స్పందించి పారిశుద్ధం వైద్య సేవలు అందించాలని కాలనీవాసులు కోరుతున్నారు.

**పారిశుద్ధ్యం పనులు చేయించి బ్లీచింగ్ దోమల మందులు స్ప్రే చేయాలి..బాల యేసు మాజీ ఎంపిటిసి.. అరుణ్ గ్రామస్తుడు.. :** గ్రామంలో పారిశుద్ధ్య లోపం చాలా ఉంది ముఖ్యంగా ఎస్సీ కాలనీలో అపరిశుభ్రంగా ఉండడం వల్ల ఈ జ్వరాలు వస్తున్నాయ్ పిల్లలకే కాదు పెద్దలకు కూడా జరాలు వస్తున్నాయి. గ్రామంలో పారిశుద్ధ్యం పనులు చేయించి బ్లీచింగ్ దోమల మందులు స్ప్రే చేయాలని కోరారు.



బాల యేసు మాజీ ఎంపిటిసి..



అరుణ్ గ్రామస్తుడు..



**మురికికాలువలు శుభ్రం చేయించండి ..మద్దిలేటి :** మురికి కాలువలు శుభ్రం చేయకపోవడంతో పిల్లలకు పెద్దలకు జ్వరాలు వస్తున్నాయి.మా మనవడికి 15 రోజుల నుండి జ్వరం వస్తుండగా ఇక్కడ చూపించగా మాత్రలు ఇచ్చారు కానీ తగ్గకపోవడంతో నందికొట్కూరు లోని ప్రవేట్ వైద్యుని దగ్గరికి వెళ్ళాము అక్కడ తగ్గకపోవడంతో కర్నూల్ లోని ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ లో ఐదు రోజులు ఉన్నామని తెలిపారు.

## విమానాశ్రయంలో సీఎంకి ఘన స్వాగతం -వీడ్కోలు



సిఎం చంద్రబాబుకు స్వాగతం పలుకుతున్న కలెక్టర్ రంజిత్ బాషా

**ఓర్వకల్లు, మేజర్‌న్యూస్ :** ఓర్వకల్లు విమానాశ్రయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకి ప్రజాప్రతినిధులు, అధికారులు ఘన స్వాగతం పలికారు. నంద్యాల జిల్లా మల్యాల పంపింగ్ స్టేషన్ నుండి రాయలసీమ జిల్లాలకు కృష్ణా జలాలను విడుదల చేసేందుకు జిల్లాకు విచ్చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు మధ్యాహ్నం 12.37గంటలకు ఓర్వకల్లు విమానాశ్రయానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా కర్నూలు జిల్లా అధికారులు కలెక్టర్ రంజిత్ బాష, ఎస్పీ విక్రాంత్ పాటిల్, కోడుమూరు, ఎమ్మిగనూరు, పత్తికొండ ఎమ్మెల్యేలు బొగ్గుల దస్తగిరి, జయనాగేశ్వర్‌రెడ్డి, కెఈ శ్యాంబాబు, కుడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు, రాష్ట్ర కురువ సంక్షేమ మరియు డెవలప్ మెంట్ కార్పొరేషన్ చైర్మన్ దేవేంద్రప్ప, రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ చైర్మన్ కప్రట్రాళ్ల బొజ్జమ్మ, జిల్లా అధ్యక్షులు తిక్కారెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ రమణ, ఏపిఎస్ఆర్టీసి రీజనల్ చైర్మన్ పూల నాగరాజు, మాజీ ఎంపి సంజీవ కుమార్, మాజీ ఎమ్మెల్సీ ఇక్బాల్, ఆదోని, మంత్రాలయం, ఆలూరు టిడిపి ఇంచార్జ్‌లు మీనాక్షినాయుడు, రాఘవేంద్ర రెడ్డి, వీరభద్రగౌడ్, టిడిపి నాయకులు తుగ్గలి నాగేంద్ర, పాణ్యం వాణిజ్య విభాగం అధ్యక్షులు బుగ్గపూటి నాగిరెడ్డి,ఆర్డీఓ సందీప్ కుమార్, ఎయిర్‌పోర్ట్ డైరెక్టర్ విద్యాసాగర్ తదితరులు స్వాగతం పలికారు. అనంతరం కర్నూలు ఓర్వకల్లు విమానాశ్రయం నుండి నంద్యాల జిల్లా మల్యాలకు ప్రత్యేక హెలికాప్టర్‌లో బయలుదేరి వెళ్లారు. ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండ పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

**ముఖ్యమంత్రికి ఆత్మీయ వీడ్కోలు :** నంద్యాల జిల్లా మల్లెల పంపింగ్ స్టేషన్ పర్యటన స్టేషన్ పర్యటన ముగించుకుని సాయంత్రం 4.45గంటలకు ఓర్వకల్లు విమానాశ్రయానికి చేరుకున్న సిఎం చంద్రబాబునాయుడుకు జిల్లా కలెక్టర్ రంజిత్ బాష, ఎస్పీ విక్రాంత్‌పాటిల్, పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితరెడ్డి, టిటిడి బోర్డు మెంబర్ మల్లెల రాజశేఖర్ తదితరులు ఘనంగా ఆత్మీయ వీడ్కోలు పలికారు. అనంతరం ఓర్వకల్లు విమానాశ్రయం నుండి గన్నవరం విమానాశ్రయానికి ముఖ్యమంత్రి బయలుదేరి వెళ్లారు.

## రాయలసీమ రైతు బిడ్డ సీఎం చంద్రబాబునాయుడు

- పెండింగ్‌లో ఉన్న రాయలసీమ ప్రాజెక్టులకు నిధులు మంజూరు చేసిన సీఎంకు ధన్యవాదాలు
- ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి

**నంద్యాల నూనెపల్లి / నందికోట్కూరు, మేజర్‌న్యూస్ :** రైతుల కష్టం, నష్టం తెలిసిన నాయకుడుగా రైతులను ఆదుకుంటూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తుతూ, పెండింగ్‌లో ఉన్న రాయలసీమ ప్రాజెక్టులకు పూర్తికి నిధులు విడుదల చేసి రాయలసీమ రైతు బిడ్డగా నిలిచిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు ప్రత్యేక ధన్యవాదములు తెలుపుతున్నామని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు. గురువారం నంద్యాల జిల్లా నందికోట్కూరు మండలం మల్యాల వద్ద ఉన్న ఎత్తిపోతల పపథకం హెచ్ఎన్ఎస్ఎస్ నుంచి దిగువకు మూడు పంపుల ద్వారా సీఎం నీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు సమక్షంలో ఏర్పాటు చేసిన రైతు సమావేశంలో ఎంపీ శబరి మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వం రాయలసీమ ప్రజలను పట్టించుకోలేదని, రాయలసీమ రైతులను విస్మరించిందని ఆరోపించారు. అందువల్లే రాయలసీమ ప్రజలు వైసీపీకి తగిన గుణపాఠం చెప్పారన్నారు. హెచ్ఎన్ఎస్ఎస్ ద్వారా రాయలసీమలో 6 లక్షల ఎకరాలకు సాగునీరు అందించేందుకు సీఎం చంద్రబాబు మల్యాల వద్ద నుంచి నీటి విడుదల చేశారని అన్నారు. రాయలసీమ ప్రాజెక్టులకు నీరు అందాలంటే కొత్తపల్లి మండలం సిద్దేశ్వరం వద్ద కృష్ణానదిపై తీగల వంతెన బదులు బ్రిడ్జి కం బ్యారేజ్ నిర్మాణం చేయాలని, గుండ్రేవుల రిజర్వాయర్ కెపాసిటీ పెంచి నిర్మాణం చేయాలని, రాయలసీమ రైతుల సాగు, తాగునీటి కోసం అదనపు కొత్త రిజర్వాయర్లు మంజూరు చేయాలని ఎంపీ శబరి ముఖ్యమంత్రి చంద్రబాబును అభ్యర్థించారు. కుంగినా ఐదేళ్ళుగా పట్టించుకోని అలగనూరు రిజర్వాయర్‌కు,



సభలో ప్రసంగిస్తున్న ఎంపీ బైరెడ్డి శబరి

ఆర్‌డీఎస్ ప్రాజక్టు నిర్మాణం పనులకు, వేదవతి ప్రాజెక్టు నిర్మాణంకు, గోరుకల్లు రిజర్వాయర్ మరమ్మత్తులకు నిధులు మంజూరు చేసిన ముఖ్యమంత్రికి నంద్యాల జిల్లా ప్రజల తరుపున ఎంపీ శబరి కృతజ్ఞతలు తెలిపారు. సుపరిపాలనలో తొలి అడుగులో భాగంగా నంద్యాల జిల్లా ఇంటింటికి వెళ్తున్నామని, ఉమ్మడి ప్రభుత్వం నుంచి లబ్ధి పొందిన ప్రజలు చాలా సంతోషం వ్యక్తం చేస్తున్నారని, ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తుందని ముఖ్యమంత్రికి ఎంపీ వివరించారు.

## కాలువకు నీటి విడుదల

### రైతు శ్రేయస్సే టీడీపీ ధ్యేయం



నీటిని విడుదల చేస్తున్న నాయకులు

**దేవనకొండ మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో ఉన్నటువంటి రైతు శ్రేయస్సే టిడిపి ధ్యేయమని టిడిపి మండల కన్వీనర్ విజయభాస్కర్ గౌడ్ అన్నారు.జిల్లా ఉపాధ్యక్షులు సాంబ శివ రెడ్డి,పత్తికొండ మండల కన్వీనర్ కడవల సుధాకర్,ఎఇ మల్లికార్జున,జెఇ మౌనిక కన్యాకుమారిలతో కలిసి గురువారం పందికోన రిజర్వాయర్ నుండి హంద్రీ నివా కుడి ఎడమ కాలువకు నీటిని విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు పంటలు నష్టపోకుండా సాగు చేసుకోవాలనే మంచి మనస్సుతో పత్తి కొండ శాసన సభ్యులు కెఇ శ్యాంబాబు చొరవ తీసుకోవ డం వల న ఆయన ఆదేశాలతో నేడు కాలువకు నీటిని విడుదల చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో బిసి సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలెగారి రామానాయుడు, మండల నాయకులు రామారావునాయుడు,మల్లికార్జున గౌడ్,ఉచ్చీరప్ప, నాగరాజు గౌడ్,రాజగోపాల్ గౌడ్‌లు పాల్గొన్నారు.

## పాఠశాలల్లో మెరుగైన వసతులు కల్పించండి



సిఎం చంద్రబాబుతో మాజీ ఐజి మహమ్మద్ ఇక్బాల్

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని ప్రభుత్వ సంస్థలలో విద్యార్థుల కోసం మరింత మెరుగైన మౌలిక సదుపాయాలను కల్పించాలని రాయలసీమ మాజీ ఐజి మహమ్మద్ ఇక్బాల్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడును కోరారు. ఈ సందర్భంగా కర్నూలు ఓర్వకల్లు ఎయిర్‌పోర్టు నందు గురువారం ముఖ్యమంత్రిని కలిసిన ఆయన వినతిపత్రాన్ని అందచేశారు. అనంతరం మాజీ ఐజి మహమ్మద్ ఇక్బాల్ మాట్లాడుతూ ముఖ్యంగా బాలికలకు సంబంధించి మూత్రశాలలను పకడ్బందీగా ఏర్పాటు చేయాలని కోరినట్లు తెలిపారు. డ్రింకింగ్ వాటర్ సరైన స్టడీ మెటీరియల్ అందించేందుకు అధికారులు కృషి చేయాలన్నారు. విద్యార్థుల అవసరాల దృష్ట్యా పాఠశాల ఆవరణలో ప్రత్యేక గదుల నిర్మాణం కోసం కూడా నిధులు ఇవ్వాలని సిఎంకు విన్నవించినట్లు ఆయన తెలిపారు.

## శ్రీవాసవిమాత అమ్మవారికి లక్ష జాజిపూలతో సహస్రార్చన



**ప్యాపిలి, మేజర్‌న్యూస్:** ఆషాడ మాసాన్ని పురస్కరించుకొని ప్యాపిలి పట్టణంలోని అమ్మవారిశాల నందు గురువారం ఆర్యవైశ్య మహిళలు శ్రీవాసవిమాత అమ్మవారిని లక్ష జాజి పూలతో సహస్రార్చన పూజలు చేశారు. ఈ సందర్భంగా అమ్మవారికి అర్చకులు వేదమంత్రాలతో కుంకుమార్చన, అభిషేకం జరిపించారు.

# న్యాయ సూత్రాలు తప్పనిసరిగా పాటించాలి



మాట్లాడుతున్న రిటైర్డ్ జిల్లా జడ్జి కాశీభట్ల శివప్రసాద్



**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** నంద్యాల పట్టణంలోని శ్రీరామకృష్ణ అటానమస్ డిగ్రీ కళాశాలలో గురువారం జరిగిన న్యాయ వ్యవస్థలో అంతర్జాతీయ న్యాయ దినోత్సవంపై అవగాహన సదస్సు జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన రిటైర్డ్ జిల్లా జడ్జి కాశీభట్ల శివప్రసాద్ మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా జరిగే మారణహోమం, యుద్ధాలలో జరిగే మరణాలు, మానవత్వ హక్కులను హరించే వాళ్ళకు చట్టం ఏ విధంగా శిక్ష విధిస్తుంది అనే అంశాలను వివరించారు. భారతదేశం ఎప్పుడు వేరే దేశాల మీద యుద్ధాలు, మారణ హోమాలు చేసిన చరిత్ర లేదని, ప్రపంచ చరిత్రలో ఎలాంటి అన్యాయాలు, ఎలా జరిగాయో అనే విషయాలు చరిత్ర చెబుతుందన్నారు. జస్టిస్ అంటే ఫెయిర్నెస్, రీజనబిలిటీ అని చెప్పారు. మన మానసిక భావాలను, ప్రవర్తనను మార్చుకోవాలని మంచి మాటలు చెప్పారు. చరిత్రను మరిచిపోతే చరిత్ర మళ్ళీ పునరావృతం అవుతుందన్నారు. కళాశాల చైర్మన్ డాక్టర్ రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ యువత న్యాయ చట్టాలను తెలుసుకోవాలని వ్యసనాలకు దూరంగా ఉండాలని క్షణికమైన ఆవేశంలో పొరపాట్లు చేసి చట్టం ముందు దోషులుగా నిలబడితే భవిష్యత్తు నాశనం అవుతుందని తెలిపారు. దీన్ని టేకిట్ ఈజీగా తీసుకోకూడదని చెప్పారు. 18సంవత్సరాలు దాటిన ప్రతి ఒక్కరు ఎలాంటి తప్పునైనా తెలియపరిచే బాధ్యత స్వేచ్ఛ ఉందని తెలిపారు. అజ్ఞానం చట్టానికి క్షమాపణ కాదు నాకు ఏమి తెలియదు పొరపాటు జరిగిపోయింది అంటే చట్టం శిక్షించకుండా ఊరుకోదు అన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ సుబ్బయ్య, ప్రొఫెసర్ ప్రగతిరెడ్డి మాట్లాడుతూ ఇంటర్నేషనల్ లీగ్ ఆఫ్ కోర్టు ప్రపంచంలో జరిగే ఉగ్రవాదుల దాడుల గురించి నిర్ణయాలు తీసుకోవడంలో కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. ఇప్పటి కాలంలో నేరాలు పెరిగిపోతున్నాయని చెప్పారు. చట్టాల గురించి తెలుసుకుని జ్ఞానం సంపాదించుకోవాలని తెలిపారు. కళాశాల విద్యార్థులు కూడా ఎంతో చక్కగా మాట్లాడారు. కార్యక్రమంలో ముఖ్య అతిథి అయిన శివప్రసాద్‌ను ఘనంగా సన్మానించారు.

## కూటమి ప్రభుత్వంలో బీజేపీ నేతల గుర్తింపు గౌరవం కాపాడండి

- స్థానిక సంస్థల్లో బీజేపీ కోటా కేటాయించండి
- సీఎం నారా చంద్రబాబుకు వినతిపత్రం అందజేత



సీఎం నారా చంద్రబాబు నాయుడును శాలువాతో సన్మానిస్తున్న అభిరుచి మధు

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** కూటమి ప్రభుత్వంలో బీజేపీ నాయకులకు గుర్తింపు గౌరవం టీడీపీ నేతలు ఇచ్చే విధంగా చూడాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు నంద్యాల జిల్లా బీజేపీ అధ్యక్షులు అభిరుచి మధు వినతిపత్రం అందజేశారు. నంద్యాల జిల్లా నందికొట్కూరు నియోజకవర్గం మల్యాల ఎత్తిపోతల జలహారతి కార్యక్రమానికి విచ్చేసిన ముఖ్యమంత్రిని నంద్యాల జిల్లా బీజేపీ అధ్యక్షులు అభిరుచి మధు కలిశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడానికి బీజేపీ నాయకులు ఎంతో సహకరించారని కూటమి ప్రభుత్వంలో బీజేపీ నాయకులకు గుర్తింపు గౌరవం ఇచ్చే విధంగా చూడాలని కోరారు. కూటమి ప్రభుత్వంలో బీజేపీకి రావాల్సిన వాటా వచ్చే విధంగా చూడాలని కోరారు. ఎన్నికల సమయం నుంచి స్థానిక నేతలు బీజేపీ నాయకులను విస్మరిస్తూ ప్రభుత్వం నిర్వహించే కార్యక్రమాలకు పిలవకుండా ఉన్నారన్నారు. స్థానిక సంస్థల్లో బీజేపికి రావాల్సిన సీట్ల కోటాను కేటాయించాలని కోరారు. జిల్లాలో మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు బీజేపీ నాయకులను విస్మరించకుండా సూచాలని ఇవ్వాలని కోరారు. అనంతరం సీఎంకు శాలువా కప్పి వినతిపత్రం అందజేశారు.

## గురురాఘవేంద్ర ప్రాజెక్టుకు మరమ్మత్తులు చేయించాలి

- సీఎంకు విన్నవించిన టీడీపీ ఇంఛార్జీ



సమస్యను పరిష్కరించాలని సీఎం కోరుతున్న టీడీపీ ఇంచార్జీ

**మంత్రాలయం రూరల్, మేజర్ న్యూస్ :** శ్రీ గురు రాఘవేంద్ర ఎత్తిపోతల ప్రాజెక్టును మరమ్మత్తులు చేసి పునః ప్రారంభించాలని మంత్రాలయం టీడీపీ ఇంచార్జీ రాఘవేంద్రరెడ్డి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు విన్నంచారు. గురువారం నంద్యాల జిల్లా హంద్రీనీవా నీటిని విడుదల చేయడానికి విచ్చేసిన నారా చంద్రబాబు నాయుడుకు తన లెటర్ హెడ్ ద్వారా ఎత్తిపోతల పథకానికి మరమ్మత్తులు చేయించి రైతు సాగునీటి సమస్యను పరిష్కరించాలని విన్నవించినట్లు తెలిపారు. ఆ విషయానికి ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించి త్వరలో నాశనమైన సామాగ్రిని బాగు చేస్తానని, ఆ బాద్యత నేనే తీసుకుంటానని చెప్పినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గత ఏడాది గురు రాఘవేంద్ర ఎత్తిపోతల పథకం బసలదొడ్డి ఫేస్ వన్‌టూలో గుర్తు తెలియని దుండుగులు ప్రాజెక్టు సామాగ్రిని నాశనం చేశారని, బాగు చేస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు.

## 16వ లాక్ నుంచి నీటిని విడుదల చేసిన ఎమ్మెల్యే



నీటిని విడుదల చేస్తున్న ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ

**శిరివెళ్ల, మేజర్‌న్యూస్ :** మండల పరిధిలోని 16వ లాక్ నుంచి గోవిందపల్లె, యర్రగుంట్ల దిగువన ఉన్న గ్రామాల రైతులకు కెసి కెనాల్ నీటిని గంగమ్మకు జలహారతులు ఇచ్చి ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ నీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వం రాయలసీమను రతనాల సీమగా తీర్చిదిద్దుతానని చెప్పి రైతులను మోసం చేసిందని అన్నారు. ఎన్డిఏ ప్రభుత్వం, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రైతులు బాగుండాలనే ఉద్దేశంతో వారికి సకాలంలో నీటిని అందించేందుకు కృషి చేస్తున్నారని అన్నారు. కెసి కెనాల్, తెలుగుగంగ, ఎస్సార్‌బిసిలు నీటితో నిండుగా ఉన్నాయని అన్నారు. అధికారులు అందరూ అప్రమత్తంగా ఉండి రైతులకు నీరు వెళ్లేలా చూడాలని తెలిపారు. ఎక్కడైనా స్టాఫ్ తక్కువగా ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని అన్నారు. ఆళ్లగడ్డ నియోజకవర్గం రైతులు ఎక్కువగా మినుము వేశారని ప్రతి రైతుకు నీరు అవసరమని ఆ నీటిని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నీటి సంఘం నాయకులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య నిర్వహణలో పర్యవేక్షక సిబ్బందే కీలకం

- వారంలోగా పారిశుద్ధ్యం మెరుగుపరచాలి
- అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తప్పవు
- కమీషనర్ పి.విశ్వనాథ్



**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ :** నగరంలో మెరుగైన పారిశుద్ధ్యాన్ని అందించడంలో పర్యవేక్షక సిబ్బందిదే కీలకపాత్ర అని నగరపాలక కమీషనర్ పి విశ్వనాథ్ అన్నారు. గురువారం స్థానిక ఎస్‌బిఐ ఎంప్లాయిస్ కాలనీలోని నగరపాలక సమావేశ భవనంలో పారిశుద్ధ్య విభాగ పర్యవేక్షక సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ ప్రజారోగ్యం బాగుండాలంటే పారిశుద్ధ్యం సక్రమంగా ఉండాలని, అలాగే ప్రజల సహకారం కూడా అంతే అవసరమని పేర్కొన్నారు. వారంలోగా పారిశుద్ధ్యాన్ని గాడిలో పెట్టాలని, పర్యవేక్షక సిబ్బంది నిర్లక్ష్యం కారణంగా పారిశుద్ధ్యం లోపిస్తే ఇకపై సంబంధిత వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వారానికి ఒకసారి ప్రతి డ్రైనేజీ కాలువలో పూడికతీత పనులు చేపట్టాల్సిందేనని, కార్మికులు యూనిఫాం ధరించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వాణిజ్య దుకాణాల వద్ద చెత్తకుండీలు తప్పని సరిగా ఉండేలా చూడాలని కమీషనర్ ఆదేశించారు. అలాగే ట్రేడ్ లైసెన్స్ బకాయిల వసూళ్లపై ప్రత్యేక దృష్టి సారించాలని, నాలుగురోజుల్లో బకాయిలను పూర్తిస్థాయిలో రాబట్టాలని ఆదేశించారు. మొండి బకాయిదారులపై అవసరమైన చర్యలు తీసుకునేందుకు వెనుకాడొద్దని స్పష్టం చేశారు. త్వరితగతిన బకాయిలను వసూలు చేయడానికి ఆయా సచివాలయంలోని సహచర సెక్రటరీల సహకారం తీసుకోవాలని, బృందంగా ఏర్పడి 4రోజుల్లో బకాయిలు వసూళ్లను పూర్తి చేయాలని ఆదేశించారు.

**అన్న క్యాంటీన్లలో ఆహారం రుచికరంగా ఉండాలి :-**

నగర పరిధిలో ఉన్న 5 అన్న క్యాంటీన్లలో మూడు పూటలా ఆహారం రుచికరంగా ఉండాలని, నాణ్యత ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాల్సిందేనని కమీషనర్ విశ్వనాథ్ నిర్వాహకులను ఆదేశించారు. గురువారం ఆయన సెట్కూరు కార్యాలయం సమీపంలోని అన్న క్యాంటీన్‌ను, అలాగే కృష్ణానగర్, కల్లూరు, బిర్లా కాంపౌండ్, వెంకటరమణ కాలనీల్లోని పారిశుద్ధ్య పనులను ఆకస్మిక తనిఖీ చేశారు. పారిశుద్ధ్య పనులను సక్రమంగా నిర్వహించాలని సమన్వయంతో దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించాలన్నారు. కార్యక్రమంలో అదనపు కమీషనర్ ఆర్జీవి కృష్ణ, డిప్యూటీ కమీషనర్ సతీష్ రెడ్డి, ప్రజారోగ్య అధికారి డాక్టర్ విశ్వేశ్వర్ రెడ్డి, పారిశుద్ధ్య పర్యవేక్షక అధికారి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## రైతు సేవా కేంద్రాల్లో యూరియా పంపిణీ



**మంత్రాలయం రూరల్, మేజర్ న్యూస్ :** యూరియా దొరకదని రైతులు ఎవరు అపోహాలు పెట్టుకోవద్దని మంత్రాలయం మండల వ్యవసాయ అధికారి జీరా గణేష్ రైతులకు సూచించారు. గురువారం ఆయన మాట్లా డుతూ, గ్రామాల్లోని రైతు సేవ కేంద్రాల్లో రైతులకు రైతు సేవా కేంద్రం సిబ్బంది యూరియా పంపిణీ చేసినట్లు తెలిపారు. మండలంలోని ఆయా గ్రామాల్లో యూరి యా పంపిణీ చేస్తున్న రైతు సేవా కేంద్రాలను ఆయన పర్యవేక్షణ చేసినట్లు తెలిపారు.

## నంద్యాల జిల్లా పర్యటనలో సీఎం చంద్రబాబు



సీఎంను కలిసిన కడప జోనల్ చైర్మన్

**ఆస్పరి, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు నంద్యాల జిల్లా పర్యటనలో భాగంగా, గురువారం కర్నూలు విమానాశ్రయానికి విచ్చేశారు. ఈ సందర్భంగా ఉమ్మడి జిల్లా ప్రజాప్రతినిధులు, నాయకులతో కలిసి ఆలూరు నియోజకవర్గ పరిశీలకులు, ప్రోగ్రాం కో-ఆర్డినేటర్ ఏపిఎస్‌ఆర్టీసి కడప జోనల్ చైర్మన్ పూల నాగరాజు సీఎం చంద్రబాబుకు ఘన స్వాగతం నలికారు. అనంతరం ముఖ్యమంత్రి హంద్రీనీవా ప్రాజెక్టు ఫేస్-1 ద్వారా జిడిపల్లి రిజర్వాయర్‌కు నీటిని విడుదల చేశారు. పలువురు ప్రజాప్రతినిదులు అధికారులు పాల్గొన్నారు.

## 19న పాల్‌టెక్నిక్ ప్రవేశాలకు స్పాట్ అడ్మిషన్లు

**కర్నూలు ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్ :** ఇంటర్మీడియట్ ఒకేషన్ కోర్సు మరియు బ్రిడ్జి కోర్సు పూర్తి చేసిన విద్యార్థులకు కర్నూలు, నంద్యాల జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలల్లో ఈ నెల 19న స్పాట్ అడ్మిషన్లు నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపల్ శ్రీనివాస ప్రసాద్ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. కావున అర్హులైన విద్యార్థులు తమ ఒరిజినల్ సర్టిఫికేట్లు తీసుకుని ఈనెల 19న ఉదయం 10గంటలకు నగరంలోని బి తాండ్రపాడు నందు గల ప్రభుత్వ పాలిటెక్నిక్ ఫర్ మైనార్టీ కళాశాలలో అడ్మిషన్లు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇతర వివరాల కోసం 9912342098ను సంప్రదించాలని తెలియజేశారు.

## సీఎంను కలిసిన రాష్ట్ర మహిళా నాయకురాలు వైకుంఠం జ్యోతి



**ఆస్పరి, మేజర్ న్యూస్ :** కర్నూలు జిల్లా పర్యటనలో భాగంగా, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబను ఆలూరు మాజీ ఇంచార్జీ వైకుం ఠం శివప్రసాద్ సతీమణి టీడీపీ రాష్ట్ర మహిళా నాయకు రాలు వైకుంఠం జ్యోతి ఆలూరు అభివృద్ధికి నిధులు కేటాయించాలని, పెండింగ్‌లో ఉన్న వేదావతి, నగరడోణ ప్రాజెక్టుకు నిధులు కేటాయించి పూర్తి చేయాలని కోరారు.

# రాయలసీమకు సాగునీరివ్వడం సీఎం చంద్రబాబు నాయుడుకే సాధ్యం



మాట్లాడుతున్న పయ్యావుల కేశవులు



మాట్లాడుతున్న నిమ్మల రామా నాయుడు



మాట్లాడుతున్న నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త జయసూర్య

**– రాబోయే రోజులలో ప్రతి ఎకరాకు సాగునీరు**

**– జిల్లా ఇన్‌చార్జి మంత్రి పయ్యావుల కేశవులు, మంత్రి నిమ్మల రామానాయుడు**

**నందికోట్కూరు / నంద్యాల, మేజర్‌న్యూస్ బ్యూరో :**

రాయలసీమ ప్రాంతాలకు సాగునీరు ఇవ్వడం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకే సాధ్యమని జిల్లా ఇన్‌చార్జి మంత్రి పయ్యావుల కేశవ్, రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు పేర్కొన్నారు. గురువారం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నంద్యాల జిల్లా నందికోట్కూరు మండలం మల్యాల ఎత్తిపోతల పథకం నుంచి కృష్ణా జలాలను హంద్రీ–నీవా, సుజల– స్రవంతి ప్రధాన కాలువలకు నీటిని విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సాగునీటి ప్రతినిధుల సమావేశంలో ముందుగా రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు మాట్లాడుతూ రాయలసీమ ప్రాంతాలకు సాగునీరు ఇవ్వడం రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకే సాధ్యమవుతుందని అన్నారు. గతంలో ఎంతో మంది నాయకులు పరిపాలన చేశారు కానీ ఇది ఎవరి వల్ల సాధ్యం కాలేదన్నారు. ప్రభుత్వం ఏర్పడిన ఏడాది కాలంలోనే రూ.3890 కోట్లు ఖర్చు చేసి 554 కిలోమీటర్ల వరకు హంద్రీ–నీవా సుజల–స్రవంతి కాలువ విస్తరణ పనులు పూర్తి చేసి నీరు విడుదల చేయడం ప్రతి ఒక్కరూ గర్వించదగ్గ విషయమన్నారు. గతంలో ఐదు సంవత్సరాలు అధికారంలో ఉన్న ప్రభుత్వం సాగునీటి పట్ల, రైతుల గురించి ఏమీ పట్టించుకోలేదని, ప్రభుత్వం ఏర్పడిన ఏడాది కాలంలోనే రాత్రింబవళ్లు కష్టపడి కాలువ విస్తరణ పనులు పూర్తి చేసి నేడు నీరు విడుదల చేయడం జరిగిందన్నారు. రైతులు, ప్రజల క్షేమంకోరే ఇలాంటి మంచి ప్రభుత్వం పదికాలాల పాటు ఉండేటట్లు ప్రతి ఒక్కరూ ప్రభుత్వానికి సహకరించాలన్నారు. జిల్లా ఇన్‌చార్జి మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ రాబోయే రోజుల్లో రాయలసీమ ప్రాంతంలోని ప్రతి ఎకరాకు సాగునీరు అందించి రైతుల ముఖంలో చిరునవ్వు చూడడం జరుగుతుందన్నారు. గతంలో రైతుల గురించి ఎవరూ పట్టించుకునే నాధుడే లేరని, కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రైతులు, ప్రజలు సుఖ సంతోషాలతో అనందంగా జీవిస్తున్నారన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పండ్ల తోటల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించి ఈ ప్రాంతాన్ని హార్టికల్చర్ హబ్‌గా అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. గతంలో చెడిపోయిన రాష్ట్రాన్ని గాడిన పెట్టేందుకు సీఎం ఎనలేని కృషి చేస్తున్నారన్నారు. ఎమ్మెల్యే గిత్త జయసూర్య మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సమాజంలో అన్ని వర్గాల ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాటనే ఉద్దేశంతో చెప్పిన మాట ప్రకారం పెన్షన్ మొత్తాన్ని పెంచి వృద్ధులకు, వితంతువులకు, దివ్యాంగులకు మేలు చేయడం జరిగిందన్నారు. అవ్వా, తాతలకు ప్రతి నెల 1వ తేదీన పెన్షన్లు వారి ఇంటి వద్దకు వెళ్లి ఇవ్వడం జరుగుతుందన్నారు. తల్లికి వందనం పథకం ద్వారా ఇంట్లో ఎంత మంది పిల్లలు ఉంటే అంత మందికి ఒకొక్కరికి రూ.13 వేల చొప్పున డబ్బులు తల్లుల బ్యాంక్ ఖాతాలలో జమ చేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా నందికోట్కూరు మండలంలో మోడల్ స్కూల్, 30 పడకల ఆసుపత్రిని వంద పడకల ఆసుపత్రిగా అభివృద్ధి చేయాలని సీఎంను కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా మంత్రులు బీసీ జనార్ధన్‌రెడ్డి, ఎన్ఎండీ ఫరూక్, జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా, డిఐజి కోయ ప్రవీణ్ ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా, ,ఎంపీ బైరెడ్డి శబరి, ఎమ్మెల్యేలు గిత్త జయసూర్య, భూమా అఖిలప్రియ, బుడ్డా రాజశేఖర్‌రెడ్డి, గౌరు చరితారెడ్డి, మాజీ మంత్రి గుమ్మనూరు జయరాం, మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ, పార్లమెంట్ నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి మాండ్ర శివానందరెడ్డి, జేసీ విష్ణు చరణ్, నీటి వినియోగదారు సంఘాల ప్రతినిధులు, రైతులు, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

**ముఖ్యమంత్రికి ఘన స్వాగతం :** ఉమ్మడి కర్నూలు జిల్లా పర్యటనకు వచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు ఆలూరులో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ వద్ద మంత్రులు ఫరూక్, బిసి జనార్ధన్‌రెడ్డి, నిమ్మల రామానాయుడు, ఎమ్మెల్సీ బిటి నాయుడు, ఎంపి బైరెడ్డి శబరి, కలెక్టర్ రాజకుమారి, డిఐజి ప్రవీణ్‌కుమార్, ఎస్పీ అదిరాజ్ సింగ్ రాణా, జాయింట్ కలెక్టర్ విష్ణు చరణ్, ఎమ్మెల్యే గిత్తా జయసూర్య, బుడ్డా రాజశేఖర్‌రెడ్డి, గౌరు చరితా, భూమా అఖిలప్రియ, మాజీ మంత్రి గుమ్మనూరు జయారం, నంద్యాల పార్లమెంట్ టీడీపీ ఇన్‌చార్జి మాండ్ర శివానందరెడ్డి, ఆర్డీవోలు చల్లా విశ్వనాథ్, అరుణజ్యోతిలు ఘన స్వాగతం పలికారు.



సిఎంకు స్వాగతం పలుకుతున్న మంత్రి ఫరూక్



సిఎంకు స్వాగతం పలుకుతున్న ఎంపి బైరెడ్డి శబరి



సిఎంకు స్వాగతం పలుకుతున్న కలెక్టర్ గణియా రాజకుమారి



సిఎంకు స్వాగతం పలుకుతున్న ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా



సిఎంకుస్వాగతం పలుకుతున్న జెసి విష్ణు చరణ్



సిఎంకు స్వాగతం పలుకుతున్న గిత్త జయసూర్య



సిఎంకు స్వాగతం పలుకుతున్న ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి



సిఎంకు స్వాగతం పలుకుతున్న మాజీ మంత్రి గుమ్మనూరు జయరాం



సిఎంకు స్వాగతం పలుకుతున్న ఎమ్మెల్యే అఖిలప్రియ



సిఎంకు స్వాగతం పలుకుతున్న రాష్ట్ర మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ మౌలానా షేక్ ముస్తాక్ అహ్మద్

## ప్రతి పేద కుటుంబానికి కూటమి ప్రభుత్వం సంక్షేమం అందిస్తోంది

**- సుపరిపాలనపై తొలి అడుగు కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు ఉమాపతి నాయుడు**

**ఆదోని టౌన్, మేజర్ న్యూస్:** 'ఎన్డీఏ కూటమి ప్రభుత్వం రాష్ట్రంలోని ప్రతి పేద కుటుంబానికి సంక్షేమం అందిస్తోంది' అని టీడీపీ సీనియర్ నాయకులు ఉమాపతినాయుడు తెలిపారు. 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమంలో భాగంగా ఆదోని నియోజకవర్గం టీడీపీ ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే మీనాక్షినాయుడు ఆదేశాల మేరకు గురువారం ఆదోని మండిగిరి పంచాయతీ పరిధిలో ఆయన పర్యటించారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనుల గురించి కరపత్రాలను పంచుతూ ఉమాపతి నాయుడు ఇంటింటికీ వెళ్లి ప్రజలకు వివరించారు. ఎన్టీఆర్ భరోసా పించన్లు, తల్లికి వందనం, ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు అర్హులైన ప్రతి కుటుంబానికి అందిస్తున్నామన్నారు. రాష్ట్ర అభివృద్ధే లక్ష్యంగా, పేదరిక నిర్మూలన సాధించేందుకు సిఎం చంద్రబాబు ఎంతో కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. ప్రజలందరి భాగస్వామ్యంతోనే మంచి పరిపాలన సాధ్యమవుతుందన్నారు. పేద ప్రజలకు టీడీపీ పార్టీ, మీనాక్షినాయుడు కుటుంబం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ రంగస్వామినాయుడు, రామస్వామి, బసవరాజు, శ్రీనివాస్ చౌదరి, అప్సర్ భాష, రంగన్న, నీలకంఠప్ప, తిమ్మప్ప, లక్ష్మీనారాయణ, అంజి, వెంకటరెడ్డి, ఆరేకల్లు రామకృష్ణ, మాభాష, అయ్యన్న, చెన్నారెడ్డి, నాగన్న, మల్లికార్జున, వర్ష, అల్తాఫ్, సుబ్బు, శ్రీదేవి, అంజి గాంధీ, వల్లమన్న, భాష, గిడ్డయ్య, శివ, బాలస్వామి, ఉరుకుందు, షణ్ముఖ, దేవేంద్ర, రాఘవేంద్ర కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరిస్తున్న ఉమాపతి నాయుడు

## మంత్రి బీసీ కి స్వాగతం పలికిన నందికొట్కూరు ఎమ్మెల్యే

**బనగానపల్లె, మేజర్ న్యూస్ :** నంద్యాల జిల్లా నందికొట్కూరు మండల పరిధిలోని మల్యాల ఎత్తిపోతల పథకం నుంచి కృష్ణా జలాలను హంద్రీ నీవా ప్రధాన కాలువకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా విడుదల చేయనున్న క్రమం గురువారం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర రోడ్లు మరియు భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాలు శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డికి నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త జయ సూర్య స్వాగతంపలికారు. ఈ సందర్భంగా నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త జయసూ ర్య, నంద్యాల పార్లమెంటు నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ మాండ్ర శివానందరెడ్డి, మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ, ఇతర టిడిపి నేతలు మంత్రితో మర్యాద పూర్వకంగా భేటీ అయ్యి, నంద్యాల జిల్లాలో జరుగుతున్న అభివృద్ధి – సంక్షేమ పథకాలపై చర్చించారు.



మంత్రి బీసీకి బొకే అందజేస్తున్న ఎమ్మెల్యే గిత్త జయ సూర్య

APPSC,TGPSC, DSC, SSC, RRB, POLICE and Other Competitive Exams

# కరెంట్ అఫైర్స్

**ముగిసిన యుద్ధం**

భారత్-పాకిస్థాన్‌ల మధ్య నాలుగు రోజులపాటు జరిగిన సాయుధ సంఘర్షణ పూర్తిస్థాయి యుద్ధంగా మారకముందే ముగిసింది. పాక్ ప్రేరేపిత ఉగ్రవాదులు ఏప్రిల్ 22న పహల్గాంలో భారత టూరిస్టులను వారి భార్యాబిడ్డల ముందు దారుణంగా కాల్చిచంపిన సంఘటన ప్రపంచాన్ని కుదిపేసింది. లష్కరే తోయిబా నుంచి విడివడిన ది రెసిస్టెన్స్ ఫ్రంట్ అనే నిషేధిత సంస్థకు చెందిన ఈ టెర్రరిస్టులకు పాక్ అన్ని రకాల సహాయ సహకారాలు అందించినట్లు భారత్ ప్రాథమిక దర్యాప్తులో బయటపడింది. దీనికి ప్రతీకారంగా భారత్ మే 7న పాకిస్థాన్, ఆక్రమిత కశ్మీర్‌లోని తొమ్మిది ఉగ్ర స్థావరాలపై



లాంగ్‌రేంజ్ ఆయుధాలతో దాడులు చేసింది. దానికి పాక్ ఎదురుదాడికి దిగడంతో భారత్ కూడా స్పందించి గట్టిగా తిప్పికొట్టింది. భారత్ దాడుల్లో పాక్ సైన్యానికి బలమైన ఎదురుదెబ్బలు తగలడంతో పాక్ ప్రధాని షాబాజ్ షరీఫ్ అణ్వస్త్ర నేషనల్ కమాండ్ అథారిటీ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. దీంతో ఇది అణు యుద్ధానికి దారితీస్తుందనే ఆందోళన మొదలైంది.

ఆ దశలో అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ నుంచి అకస్మాత్తుగా కాల్పుల విరమణ ప్రకటన వెలువడింది. ఆ తర్వాత కాసేపటికి కాల్పుల విరమణను ధ్రువీకరిస్తూ భారత్ కూడా ప్రకటన విడుదల చేసింది. "నిర్ణీత లక్ష్యాలేవీ సాధించకుండా, పాక్ నుంచి ఎలాంటి హామీలూ పొందకుండా కాల్పుల విరమణకు అంగీకరించడం ఏమిటి? అది కూడా ట్రంప్ దీనిని ప్రకటించడం ఏమిటి?" అంటూ వివిధ వర్గాల నుంచి వచ్చిన ప్రశ్నలు ప్రభుత్వాన్ని ఉక్కిరిబిక్కిరి చేశాయి. కొందరు బీజేపీ మద్దతు దారులు సైతం ఈ విషయంలో మోదీ ప్రభుత్వాన్ని విమర్శించారు. పైగా ఒప్పందాన్ని ఉల్లంఘించి పాక్ రెండు గంటల్లోనే భారత్‌పై దాడికి దిగడంతో ఈ విమర్శలు మరింత తీవ్రమయ్యాయి. చివరికి కాల్పులు ఆగిపోవడంతో పరిస్థితి సద్దుమణిగింది.

వాస్తవానికి భారత విదేశాంగ మంత్రి జైశంకర్‌తోను, పాక్ ప్రధాని షరీఫ్‌తోను అమెరికా విదేశాంగ మంత్రి రూబియో చర్చలు జరిపారు. దీంతో కాల్పుల విరమణ కోసం అమెరికా ప్రయత్నాలు చేస్తోందని అందరూ భావించారు. అయితే ఆ తర్వాత కాసేపటికే అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ మాట్లాడుతూ భారత్, పాక్ వివాదంతో అమెరికాకు సంబంధం లేదని, తాము అందులో జోక్యం చేసుకోబోమని ప్రకటించారు. ఇది జరిగిన కొన్ని గంటల్లోనే తమ మధ్యవర్తిత్వం వల్ల రెండు దేశాలూ కాల్పుల విరమణకు అంగీకరించినట్లు ట్రంప్ ప్రకటన వచ్చింది. 5 గంటల నుంచి కాల్పుల విరమణ అమలులోకి వచ్చిందని భారత్ చెప్పిన కాసేపటికే పాక్ ఆ ఒప్పందాన్ని ఉల్లంఘించింది. దీంతో అందరిలో ఆందోళన కలిగింది. కానీ తుదకు అన్నీ సర్దుకున్నాయి.

ఉగ్రవాద దాడి విరమణ ఎక్కువ మందికి సంతృప్తి కలిగించకపోయినా ఈ యుద్ధం ద్వారా భారత్ కొన్ని లక్ష్యాలను నెరవేర్చుకుంది. తొలిరోజు దాడుల్లోనే పాక్‌లోని అనేక ఉగ్రవాద శిబిరాల్ని, వారి మౌలిక సదుపాయాల్ని భారత్ ధ్వంసం చేసింది. పలువురు కీలకమైన ఉగ్రవాదుల్ని మట్టుబెట్టింది. అణ్వస్త్ర దాడి చేస్తామనే బెదిరింపుల్ని లెక్క చేయబోమని, పాక్ మరోసారి ఉగ్రవాద దాడికి పాల్పడితే యుద్ధమే మా సమాధానమని పాక్‌కే కాదు, ప్రపంచానికి కూడా గట్టి సందేశం ఇచ్చింది. పుల్వామా ఉగ్రదాడి తర్వాత జరిగిన బాలాకోట్ దాడులు ఆరేళ్లపాటు పాక్ భారీ ఉగ్రదాడులకు పాల్పడకుండా నిరోధించగలిగాయి. ఇప్పుడు భారత్ మరింత తీవ్రంగా స్పందించడంతో ఉగ్రవాదాన్ని ప్రేరేపించే విషయంలో భవిష్యత్తులో పాక్ ఒకటికి పదిసార్లు ఆలోచించుకోక తప్పదు. పాక్ యుద్ధ విమానాలు, క్షిపణులు, డ్రోన్లతో విరుచుకుపడినా ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థలతో వాటిని కూల్చడం ద్వారా భారత్ తన సత్తా చాటింది.

**నాల్గవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్**

భారత్ జపాన్‌ను అధిగమించి నాల్గవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించిందని నీతీ అయోగ్ సీఈఓ బీవీఆర్ సుబ్రమణ్యం తెలిపారు. నీతీ అయోగ్ గవర్నింగ్ కౌన్సిల్ 10వ సమావేశం అనంతరం ఆయన మీడియా సమావేశంలో భారత ఆర్థిక పురోగతిపై పలు ఆసక్తికర విషయాలు వెల్లడించారు. ఐఎమ్ఎఫ్ డేటా ప్రకారం, భారత ఆర్థిక వ్యవస్థ జపాన్ కంటే పెద్దది. "అమెరికా, చైనా, జర్మనీ దేశాలే ప్రస్తుతం భారత్ కంటే ముందంజలో ఉన్నాయి. ప్రస్తుత ప్రణాళికలకు మనం కట్టుబడి ముందుకు సాగితే వచ్చే 3 ఏళ్లల్లో భారత్ మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా మారే అవకాశం ఉంది.

**బంగ్లాదేశ్‌లో మళ్లీ సంక్షోభం..**

బంగ్లాదేశ్‌లో మళ్లీ రాజకీయ సంక్షోభం రాజుకుంటున్నది. బంగ్లాదేశ్ ఆర్మీ చీఫ్ వకర్-ఉజ్ జమాన్, తాత్కాలిక ప్రభుత్వ అధినేత మొహమ్మద్ యూనస్‌ల మధ్య విబేధాలే దీనికి కారణం. తన పదవికి రాజీనామా చేస్తానని బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వ సారథి మొహమ్మద్ యూనస్ హెచ్చరించినట్లు వార్తలు వెలువడిన నేపథ్యంలో దీనికి నిరసనగా మే 24 రాజధాని ఢాకాలో



ర్యాలీ నిర్వహిస్తున్నట్లు ఆయన మద్దతుదారులు ప్రకటించారు. యూనస్‌ను ఐదేళ్లపాటు పదవిలో ఉంచాలి, ముందు సంస్కరణలు-తర్వాతే ఎన్నికలు అంటూ నిరసనకారులు డిమాండు చేశారు.

ఈ ఏడాది డిసెంబర్‌లోగా దేశంలో సార్వత్రిక ఎన్నికలు నిర్వహించాలని బంగ్లాదేశ్ ఆర్మీ చీఫ్ వకర్-ఉజ్ జమాన్ పిలుపునిస్తూ దేశ భవిష్యత్తును నిర్ణయించే అధికారం ప్రజా ప్రభుత్వానికి మాత్రమే ఉంటుందని పునరుద్ఘాటించిన నేపథ్యంలో తన పదవికి రాజీనామా చేస్తానని యూనస్ హెచ్చరించినట్లు వార్తలు వచ్చాయి. ఎన్నికలు ఎప్పుడు జరిగినా బంగ్లాదేశ్ అనధికార ప్రధానమంత్రిగా కొనసాగుతున్న యూనస్ పదవీకాలం ముగిసిపోతుంది.

విద్యార్థుల ఉద్యమం హింసాత్మకంగా మారిన దరిమిలా సైన్యం నుంచి వచ్చిన ఒత్తిళ్లకు తలొగ్గి రాజీనామా చేసిన ప్రధాని షేక్ హసీనా గత ఏడాది ఆగస్టు 5న దేశం విడిచి భారత్‌కి పారిపోయారు. ఆర్మీ చీఫ్‌కి వ్యతిరేకంగా మరో ఉద్యమాన్ని నిర్వహించాలన్న ఆలోచనతోనే యూనస్ రాజీనామా బెదిరింపులు చేస్తున్నట్లు రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతున్నది. ప్రస్తుత రాజకీయ వాతావరణం, నిరసనల మధ్య తన బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించలేకపోతున్న కారణంగానే రాజీనామా చేయాలని యూనస్ యోచిస్తున్నట్లు విద్యార్థులు ఏర్పాటు చేసుకున్న నేషనల్ సిటిజన్ పార్టీ(ఎన్‌సీపీ) కన్వీనర్, విద్యార్థి ఉద్యమ నాయకులలో ఒకరైన నహీద్



ఇస్లామ్ తెలిపారు.

విద్యార్థులు, ఇస్లామిస్టు మూకలను తన సొంత సైన్యంగా వాడుకుంటున్న యూనస్ ఎన్నికలు నిర్వహించకుండా అధికారంలో కొనసాగాలని ప్రయత్నిస్తున్నట్లు జోరుగా ఊహాగానాలు సాగుతున్నాయి. 2026 జూన్‌లోగా ఎన్నికలు జరుగుతాయని యూనస్ చెబుతున్నప్పటికీ బీఎన్‌పీతోసహా వివిధ రాజకీయ పార్టీలు సత్వర ఎన్నికలను కోరుతున్నాయి. అయితే ఆర్మీ చీఫ్ జమాన్ మాత్రం యూనస్ సారథ్యంలోని మధ్యంతర ప్రభుత్వం డిసెంబర్‌లోగా ఎన్నికలు నిర్వహించాల్సిందేనని హెచ్చరికలు జారీచేశారు. దీంతో ఆయనను పదవీచ్యుతుడిని చేసేందుకు విద్యార్థులు, ఇస్లామిస్టు మూకలను యూనస్ వాడుకునే అవకాశం ఉందన్న అనుమానాలు కూడా బలంగా వ్యాపిస్తున్నాయి. బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వ సారథి మొహమ్మద్ యూనస్ రాజీనామా యోచన కూడా నాటకమేనని, వాస్తవానికి ఆయనకు పదవిని వీడే ఆలోచన లేదని తెలుస్తోంది.

**భారత్‌తో రక్షణ కాంట్రాక్టు రద్దు**

కోల్‌కతాకు చెందిన ప్రభుత్వ రంగ నౌకా నిర్మాణ సంస్థ గార్డెన్ రీచ్ షిప్‌బిల్డర్స్ అండ్ ఇంజనీర్స్ లిమిటెడ్‌తో రూ. 180.25 కోట్ల రక్షణ ఒప్పందాన్ని బంగ్లాదేశ్ రద్దు చేసుకుంది. భారత్‌తో దౌత్య సంబంధాలు క్షీణిస్తున్న నేపథ్యంలో ఈ పరిణామం చోటుచేసుకుంది. తమ రక్షణ ఆర్డర్‌ను రద్దు చేసుకున్నట్లు బంగ్లాదేశ్ ప్రభుత్వం స్టాక్ ఎక్స్ఛేంజీకి నోటిఫై చేసింది. ఇతర దేశాలకు జరిగే బంగ్లాదేశీ కార్గో ఎగుమతులకు భారత్‌లో ట్రాన్స్‌షిప్‌మెంట్ సౌకర్యాలు రద్దు చేయాలని భారత్ ఇటీవల తీసుకున్న నిర్ణయానికి ప్రతీకారంగా బంగ్లాదేశ్ ఈ చర్యకు పాల్పడినట్లు భావిస్తున్నారు.

**'టాకింగ్ ట్రీ'**

ఐర్లాండ్ రాజధాని డబ్లిన్‌లోని ట్రినిటీ కాలేజీ శాస్త్రవేత్తలు 'టాకింగ్ ట్రీ' అనే వినూత్న ప్రాజెక్టును చేపట్టడం ద్వారా మనుషులు నేరుగా వృక్షాలతోనే సంభాషించేందుకు వీలుకల్పించే టెక్నాలజీని అభివృద్ధి చేశారు. చెట్ల నుంచి వెలువడే బయో ఎలక్ట్రికల్ సిగ్నల్స్‌ను కృత్రిమ మేధస్సు (ఏఐ)తోపాటు అధునాతన సెన్సర్ల సాయంతో మానవ భాషగా మార్చడం ద్వారా పర్యావరణ సంరక్షణకు సరికొత్త దారులు తెరిచారు. ఈ టెక్నాలజీ ద్వారా నేలలోని తేమ, పీహెచ్ స్థాయి, గాలిలోని తేమ, ఉష్ణోగ్రత, సూర్యకాంతి తదితర పర్యావరణ అంశాలను ఈ సెన్సర్లు గుర్తిస్తాయి. ఆ డాటాను చెట్టు నుంచి వెలువడే బయో ఎలక్ట్రికల్ సిగ్నల్స్‌తో సమన్వయం చేస్తారు. తర్వాత ఆ సిగ్నల్స్‌ను ఏఐ సాయంతో మానవ భాషలోకి అనువదిస్తారు. తద్వారా వృక్షాలు తమ అనుభవాలను మనుషులకు తెలియజేసే వీలు కల్పించారు. పర్యావరణ సంరక్షణే ప్రధాన లక్ష్యంగా అభివృద్ధి చేసిన ఈ సాంకేతికతను శాస్త్రవేత్తలు ట్రినిటీ కాలేజీలోని 200 ఏళ్లనాటి 'లండన్ ప్లేన్' వృక్షానికి అనుసంధానించారు. అనంతరం ఓ వ్యక్తి ఆ చెట్టుతో సంభాషించగలిగాడు.

**అందాల పోటీలలో వివాదాలు**

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న మిస్ వరల్డ్ 2025 అందాల పోటీలను వివాదాలు చుట్టుముడుతున్నాయి. పోటీలకు వచ్చిన ప్రపంచ సుందీమణులను రాష్ట్రంలోని యాదగిరిగుట్ట తదితర పర్యాటక ప్రదేశాల సందర్శనకు తీసుకెళ్లారు. రామప్ప ఆలయం సందర్శన సమయంలో అందాల పోటీకి వచ్చిన సుందరీమణుల పాదాలను స్థానిక మహిళలతో కడిగించడం విమర్శకు దారి తీసింది. అందాల భామలకు ఇచ్చిన ఖరీదైన విందు, బహుమతులుగా బంగారం వంటి ఖరీదైన కానకలు ఇవ్వటం ఎన్నో వివాదాలకు దారి దీసింది. ఈ అందాల పోటీల నిర్వాహ కులపై అసంతృప్తితో మిస్ ఇంగ్లండ్ మిల్లా మాగి ఈ పోటీల నుంచి తప్పుకుంది. పోటీల నుంచి తప్పుకున్న తర్వాత 'ది సన్' న్యూస్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో మిస్ ఇంగ్లండ్ మిల్లా మాగీ పోటీ నిర్వాహకులపై తీవ్ర ఆరోపణలు చేసింది. పోటీ నిర్వాహకులు తనను ఓ వేశ్యగా చూస్తున్నారంటూ సంచలన ఆరోపణలు చేసింది. తనతో కొందరు అగౌరవంగా ప్రవర్తించారని చెప్పుకొచ్చింది. వినోదం కోసం మమ్మల్ని వీధుల్లో తిప్పారని ఆవేదన వ్యక్తం చేసింది. తనకు చాలా అసౌకర్యంగా అనిపించిందని అందుకే మనస్తాపంతో పోటీల నుంచి తప్పుకున్నట్లు చెప్పింది. కొందరిని సంతృప్తి పరిచేందుకు కోతుల్లా ప్రదర్శన ఇచ్చేందుకు మేం అక్కడున్నాం. అలాంటి పరిస్థి



తుల్లో ఉండాల్సి వస్తుందని నేను కలలో కూడా ఊహించుకోలేదు. చాలా అగౌరవంగా అనిపించింది' అని ది సన్‌తో మిల్లా తన ఆవేదనను చెప్పుకుంది. తెలంగాణ ప్రజల సొమ్ము రూ.250 కోట్లు ఖర్చు పెట్టి మరీ అంతర్జాతీయంగా కాంగ్రెస్ సర్కార్ తెలంగాణ రాష్ట్ర, పరువును తీసిందని బీఆర్ఎస్ పార్టీ ఆరోపించింది.

మిస్ వరల్డ్ కంటెస్టెంట్స్‌కు ఈనెల 31న హైటెక్స్‌లో గ్రాండ్ ఫినాలే పోటీ ఉంది. ఇప్పటికే ఈపోటీల్లో ఖండాల వారీగా 24 మంది విజేతలను ఎంపిక చేశారు. అందులో ఇండియా నుంచి నందిని గుప్తా ఉన్నారు. ఫైనల్ రౌండ్‌లో ప్రపంచ సుందరి ఎవరో ఈనెల 31న తేలనున్నది.

## రోడ్ల మరమ్మత్తుల కై సింఎంకు బొజ్జమ్మ వినతి



**దేనవకొండ మేజర్ న్యూస్ :** దేవనకొండ మండల ఫరిదిలోని పి.కోటకొండ స్టేజీ నుండి బేతపల్లి మరియు కప్పట్రాళ్ల స్టేజీ నుండి గాజులదిన్నె ప్రాజెక్టు వరకు రోడ్డు మరమ్మతులకు నిధులు మంజూరు చేయాలని గురువారం ఉమ్మడి కర్నూలు జిల్లాకు వచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు వాల్మీకీ రాష్ట్ర కార్పోరేషన్ ఛైర్మన్ కప్పట్రాళ్ల బొజ్జమ్మ విన్నవించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలోని రహదారుల విషయంతో పాటు పలు సమస్యలపై ఓర్వకల్ విమానాశ్రయం నందు కలిసి ముఖ్యమంత్రికి విన్నవించడం జరిగిందన్నారు. అయితే విన్నపాలను క్షుణ్ణంగా పరిశీలించిన ఆయన సానుకూలంగా స్పందించారని తెలిపారు.

## సిఎం చంద్రబాబును కలిసిన జిల్లా ఎస్పీ



సిఎంకు పుష్పగుచ్చం అందచేస్తున్న ఎస్పీ

**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ :** నంద్యాల జిల్లా మల్యాల వద్ద హెచ్‌ఎన్‌ఎస్‌ఎస్ నుండి నీటిని విడుదల చేసే కార్యక్రమంలో పాల్గొనేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి కర్నూలు ఓర్వకల్లు ఎయిర్‌పోర్టుకు గురువారం విచ్చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రిని కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందచేశారు.



# కృష్ణ నీటికి జలహారతి

**నందికొట్కూరు మేజర్ న్యూస్ :** నంద్యాల జిల్లా నందికొట్కూరు మండలం మల్యాల గ్రామం హెచ్‌ఎన్‌ఎస్‌ఎస్ పంపింగ్ స్టేషన్ వన్ నుంచి హంద్రీనీవాసుజల స్రవంతి కాల్వకు శ్రీశైలం కృష్ణా జలాలను ఎత్తిపోతల ద్వారా నీటిని విడుదల చేసిన ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు. మల్యాలలోని హెచ్ఎన్ఎస్ఎస్ ప్రాజెక్టు పంపిం గ్ స్టేషన్ వన్ వద్దకు మధ్యాహ్నం 1.40 గంటలకు చేరుకున్న రాష్ట్రముఖ్యమంత్రి .ముందుగా అక్కడచేరుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులకు మంగళవాయిద్యాలతో ఆహ్వానం పలికి.. వేదమంత్రాలతో పండితులు ఆశీర్వచనం చేశారు. ఈ సందర్భంగా హెచ్ఎంఎస్ఎ స్ర్పాజెక్టుకు సంబంధించి జల వనరుల శాఖ అక్కడ ఏర్పాటు చేసిన ఛాయాచిత్ర ప్రదర్శనను, ప్రాజెక్టు యొక్క అలైన్మెంట్‌ఆయకట్టు, కృష్ణా రివర్ బేసిన్ మ్యాపులను సీఎం తిలకించారు. ప్రాజెక్టుకు సంబంధించిన అంశాలను అధికారులుముఖ్య మంత్రివర్యులకు వివరించారు. అలాగే పంపింగ్ స్టేషన్ వ్యూ పాయింట్ నుంచి నీటిని పరిశీలించారు. అనంతరంవేద పండితుల ఆధ్వర్యంలో శాస్రోక్తకంగా పూజా కార్యక్ర మాలు నిర్వహించారు. పిమ్మట పంపింగ్ స్టేషన్ లో స్విచ్ ఆన్ చేసి శ్రీశైలం కృష్ణా జలాలను ఎత్తిపోతల ద్వారా హెచ్‌ఎన్ఎస్ఎస్ కాలువకు నీటిని విడుదల చేశారు. అనంతరం ప్రాజెక్టు పైకిచేరుకొని మల్యాల ఎత్తిపోతల వద్ద హంద్రీనీవా జలాలకు జలహారతులు ఇచ్చి, రైతుల హర్షద్వానాల మధ్య పట్టు వస్త్రాలుస మర్పించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రితోపాటు నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, జిల్లాఇన్చార్జి మంత్రి పయ్యావుల కేశవ్, జిల్లా మంత్రులు బీసీ జనార్ధన్ రెడ్డి, ఎన్ఎండి ఫారూఖ్, జిల్లా కలెక్టర్ రాజకుమారిగణియా, ఎస్పీ అధిరాజ్ సింగ్, ఎంపీ బైరెడ్డి శబరి, ఎమ్మెల్యేలు గిత్త జయసూర్య, భూమా అఖిలప్రియ, బుడ్డా రాజశేఖర్రెడ్డి, గుమ్మనూరు జయరాం, మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ, పార్లమెంట్ నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి మాండ్రశివానందరెడ్డి, జల వనరుల శాఖ సీఈలు ఎస్.కబీర్ భాష, నాగరాజు, టీజీపీ ఎస్ఈ ప్రతాప్, ఇరిగేషన్ ఎస్ఈ పాండురంగయ్య, ఆర్డీవో విశ్వనాథ్, ప్రాజెక్టు ఈఈలు, డిఇలు, నీటి సంఘాల ప్రతినిధులు, జిల్లా అధికారులు తదితరులుపాల్గొన్నారు.





## జొన్నగిరిలో వజ్రం లభ్యం

- రూ.10 లక్షల విలువ చేసే వజ్రాన్ని రూ.5 లక్షలకు కొనుగోలు చేసినట్లు సమాచారం
- వ్యాపారస్తులు అధికారులు కుమ్మక్కు

**తుగ్గలి, మేజర్‌న్యూస్ :** తుగ్గలి మండలం పరిధిలోని జొన్నగిరిలో అత్యంత విలువైన వజ్రము గురువారం ఒక రైతుకు లభ్యమైనట్లు తెలిసింది. ఆ వజ్రాన్ని అనంతపురం జిల్లా గుత్తి పట్టణానికి చెందిన ఒక వ్యాపారి కేవలము ఐదు లక్షలకు తీసుకున్నట్లు తెలుస్తోంది. గత పది రోజుల కింద గ్రామంలో 20 లక్షలు కేవలం 10 లక్షలకు గుత్తి పట్నానికి చెందిన వ్యాపారస్తులు కొనుగోలు చేసే సమాచారం అయితే ఇప్పుడు కూడా గుత్తి పట్టణానికి చెందిన వ్యాపారస్తులు విలువైన వజ్రాన్ని గురువారం కొనుగోలు చేసినట్లు సమాచారం ఇక్కడ వర్షం పడితే చాలు అత్యంత విలువైన వజ్రాలు లభ్యమవుతుంటాయి. అయినా వ్యాపారులు వజ్రాలు విలువ తెలియని అమాయక ప్రజల నుండి అత్యంత విలువైన వజ్రాలు కూడా తక్కువ రేట్ కి తీసుకుంటున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే జొన్నగిరి ప్రాంతంలో అత్యంత విలువైన వజ్రాలను అనంతపురం జిల్లా గుత్తి పట్టణానికి చెందిన ఒక వ్యాపారి తీసుకుంటు న్నట్లు తెలుస్తోంది. ఏమీ తెలియని అమాయకులతో వజ్రం దొరికిన వ్యక్తులతో వ్యాపారస్తులు తక్కువ ఇటి కొనుగోలు చేసినప్పటికీ కూడా రెవిన్యూ అధికారులు గానీ దీనికి సంబంధించిన అధికారులు ఎవరూ పట్టించకపోవ డంతో ప్రజల ఆందోళన చెందుతున్నారు ప్రభుత్వానికి ఆదాయం సమకూర్చే అధికారిలే వ్యాపారస్తులతో కుమ్మక్కై వజ్రాలు కొనుగోలు చేసినప్పటికీ రెవిన్యూ అధికారులు పట్టించుకోలేదనితుగ్గిలి మండలం ప్రజలు చర్చించుకుంటున్నారు.

## సచివాలయం-3 ఎక్కడకు మార్చుడం లేదు...

**పత్తికొండ, మేజర్ న్యూస్ :** సచివాలయం -3 ఎక్కడకు మార్చుడం లేదని ఎంపిడిఓ కవితా రెడ్డి పేర్కొన్నారు. గురువారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, స్థానిక పట్టణంలోని గుత్తిరోడ్డులో ఉన్న మూడవ సచివాలయాన్ని అధికారులు మార్పు చేస్తున్నారని సచివాలయ పరిధిలో ఉన్న వార్డు ప్రజలు ఆందోళన చెందుతున్నారని మూడవ సచివాలయాన్ని ఎక్కడికి మార్చే ప్రసక్తే లేదని ఆయా వార్డు ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. ఆ సచివాలయంలోనే యధావిధిగా ప్రజలకు సేవలు కొనసాగుతాయని ఎంపిడిఓ తెలిపారు.

- వైద్యుల అలసత్వమే చావుకు కారణమని ఆరోపిస్తున్న భర్త, తల్లిదండ్రులు
- శ్రీ చక్ర ఆసుపత్రి ఫర్నీచర్, అద్దాలు ధ్వంసం
- పోలీసుల జోక్యంతో సద్దుమణిగిన ఆందోళన
- పోస్టుమార్టం నివేదికపై తుది నిర్ణయం




శ్రీ చక్ర హాస్పిటల్

# వైద్యుల నిర్లక్ష్యంతో మహిళ మృతి

**కర్నూలు, మేజర్‌న్యూస్ :** నగరంలోని చెన్నమ్మ సర్కిల్ సమీపంలో ఉన్న శ్రీ చక్ర హాస్పిటల్ వైద్య సిబ్బంది నిర్లక్ష్యం వల్ల నగరంలో కల్లూరు ఎస్టేట్‌కు చెందిన మహిళ మృతిచెందినట్లు మృతురాలి భర్త, తల్లిదండ్రులు ఆరోపిస్తూ ఆవేదన చెందుతున్నారు. మామూలు జ్వరంతో మంగళవారం శ్రీ చక్ర హాస్పిటల్‌ను సంప్రదిస్తే సంబంధిత డ్యూటీ డాక్టర్ వైద్యం అందించి మామూలు జ్వరమేనని ఇంటికి మందులు రాసిస్తానని స్థానికంగా ఉన్న వైద్యులతో వైద్యం చేయించుకోండని అన్నారు. అయితే జ్వరంతో భాదపడుతున్న అనితకు బుధవారం రాత్రి 11.30గంటల సమయంలో ఆరోగ్య పరిస్థితి విషమించడంతో తిరిగి మళ్లీ శ్రీ చక్ర ప్రైవేటు వైద్యశాలను అనిత భర్త నాగప్రసాద్ ఆచారి ఆశ్రయించబోయారు. ఆ సమయంలో ఉన్న వైద్యులు వెంటనే అడ్మిట్ చేసుకోకుండ తాము మంగళవారం రోజు ఇచ్చిన వైద్యానికి సంబంధించిన ఓపి తీసుకురమ్మని కాలయాపన చేయడం వల్లే అనిత(21) మృతిచెందిందని మృతురాలి బంధుమిత్రులు ఆరోపిస్తున్నారు. కాలయాపన అనంతరం అనితను పరీక్షించిన వైద్యులు చనిపోయినట్లు నిర్ధారించారు. ఆ క్షణం నుండే మృతురాలి బంధుమిత్రులు ఆసుపత్రిపై ఆరోపణలు చేస్తూ గురువారం మృతురాలి తండ్రి తన బంధువులతో ప్రైవేటు శ్రీచక్ర ఆసుపత్రిని మోహరించి ఆందోళన చేస్తూ ఆవేదనతో దాడికి పాల్పడ్డారు. అనిత చావుకు హాస్పిటల్ వైద్యుల నిర్లక్ష్యమే కారణమని మృతురాలి భర్త, తల్లిదండ్రులు, బంధుమిత్రులు శ్రీ చక్ర హాస్పిటల్‌పై దాడి చేసి అద్దాలు, ఫర్నీచర్‌ను పగలగొట్టారు. మంగళవారం హాస్పిటల్‌కు వైద్యం కోసం వచ్చినప్పుడు మందుల చీటీలో ఉన్న మందులు ఇవ్వకుండ ఇతర కంపెనీ నాణ్యతలేని మందులను ఇవ్వడంతోనే ఇలా జరిగిందని వాపోయారు. నాణ్యత కలిగిన మందుల ద్వారా వైద్యం అందించి ఉంటే అనిత బ్రతికి ఉండేదని ఆక్రోశించి ఆవేదనతో హాస్పిటల్‌పై దాడి చేశారు. ఆసుపత్రి సిబ్బంది సంబంధిత పోలీసు శాఖను చరవాణి ద్వారా ఆశ్రయించగా గురువారం నగరంలో ఉన్న అన్ని పోలీస్ స్టేషన్ల సిఐలు, ఎస్‌ఐలు, డిఎస్పీతో సహా ఆసుపత్రిని చుట్టుముట్టారు. ఆందోళనను నియంత్రించేందుకు బాధితులను అదుపులోకి తీసుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. పూర్వపరాలు ఏవైనా దేనివల్ల అనిత మృతిచెందిందనే కారణం తెలియాలంటే పోస్టుమార్టం నివేదిక వచ్చిన తర్వాత తేలుతుందని మృతురాలి భర్త, తల్లిదండ్రులు, బంధుమిత్రులు వేచి చూస్తున్నారు. ప్రైవేటు ఆసుపత్రి సిబ్బంది అనితను అడ్మిట్ చేసుకుని సిఆర్పీ ఇచ్చి తన సమస్యను పరీక్షల ద్వారా గుర్తించి తగిన నాణ్యమైన వైద్యం అందించి ఉంటే బ్రతికి ఉండేదని అంటున్నారు. ఏదిఏమైనా అనితకు జరిగినట్లు మరొకరికి జరగకుండా ఉండాలని, అనిత కుటుంబ సభ్యులకు తగిన న్యాయం చేయాలని బంధుమిత్రులు, ప్రజలు కోరుకుంటున్నారు. ఈ విషయంపై సంబంధిత హాస్పిటల్ యాజమాన్యం డాక్టర్ విజయ కుమార్ రెడ్డిని నేటిదినపత్రిక సూర్య వివరణ కోరగా శ్రీ చక్ర హాస్పిటల్‌లో అందరూ క్వాలిఫైడ్ వైద్యులే ఉన్నారని తెలిపారు. తాము అందించిన వైద్యంలో ఎటువంటి లోపం లేదని మేము రాసిచ్చిన మందుల పత్రంలో లోపాలు ఉన్నాయని ఆరోపిస్తున్నారు. కావున ఎవరి దగ్గరకైనా వెళ్లి ఆ మందులను పరీక్షించి ఆ మందులలో ఏవైనా లోపాలు ఉన్నట్లయితే నేను ఏ శిక్షకైనా తలవంచుతానని అన్నారు. ప్రాణాపాయంలో ఉన్న ప్రజలకు సేవ చేస్తున్న వైద్యులు, ఆసుపత్రిపై దాడి చేయడం మంచి పద్దతి కాదని, ఇటువంటి వారిపై కేసు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని తెలిపారు.



మహిళ మృతిచెందిన



అద్దాలు పగలగొట్టిన దృశ్యం



కుటుంబ సభ్యులను స్టేషన్‌కు తరలిస్తున్న పోలీసులు



మాట్లాడుతున్న ఆసుపత్రి యాజమాన్యం డా విజయకుమార్ రెడ్డి